ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
# సుప్రభ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

నాలుగో దశ పోరులో నువ్వా - నేనా..!



• 2లో

సోమవారం 13 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 53 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# నేడే పోలింగ్



**పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి**
**తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఓటింగ్**
**ఆంధ్రాలో అసెంబ్లీ, లోక్‌సభ సీట్లకు కూడా**
**రాష్ట్రంలో 35వేల కేంద్రాలు.. 3.32 కోట్ల ఓటర్లు**
**నిర్దేశిత కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది**
**ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్**
**13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 వరకే**
**కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది**
**పోలింగ్ కేంద్రాలు : 35,809**
**బరిలో నిలిచిన అభ్యర్థులు : 525**
**వీరిలో మహిళలు : 50 మంది**
**కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక**
**జూన్ 4న లెక్కింపు**



హైదరాబాద్, మే 12 (అక్షరం న్యూస్)
రాష్ట్రంలో లోక్‌సభ సమరానికి సర్వం సిద్ధమైంది. 17 లోక్‌సభ స్థానాలు, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సోమవారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 3.32 కోట్లమంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 35,809 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల బరిలో 525 మంది అభ్యర్థులుండగా వీరిలో 50 మంది మహిళలున్నారు. కంటోన్మెంట్ అసెంబ్లీ పరిధిలో 2.51లక్షల మంది ఓటర్ల కోసం 232 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకు,106 నియోజకవర్గాల్లో సా.6 గంటల వరకు పోలింగ్ జరగనుండగా ఆదివారం సాయంత్రానికే సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నా రు. సోమవారం



మిగతా 2లో..

# సోషల్ మీడియా.. రూమర్లపై నజర్


హైదరాబాద్, మే 12 (అక్షరం న్యూస్)
లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు డీజీపీ రవిగుప్తా వెల్లడించారు. ఆదివారం ఆయన మీడియాతో పలు విషయాలను వెల్లడించారు. నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేకంగా కొందరు సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బందిని కేటాయించినట్టు చెప్పారు.
కొన్ని వివాదాస్పద సోషల్ మీడియా ఖాతాలను సైబర్ సెక్యూరిటీ సిబ్బంది నిత్యం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పార్టీలను, నేతలను కించపర్చేలా పోస్టులు, మార్ఫింగ్ వీడియోలు, ఆడియోలు పెట్టే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తున్నట్టు తెలిపారు. సీ విజిల్ నుంచి వచ్చే ఫిర్యాదులను కూడా ఎప్పటికప్పుడు సైబర్ పోలీసులు పరిష్కరిస్తున్నారని తెలిపారు.

మిగతా 2లో..




# దారులన్నీ ఏపీ వైపే

-ఓటు వేసేందుకు పట్నం వదిలి పల్లెలకు పయనం
-హైదరాబాద్ నుంచి ఏపీ, తెలంగాణ పల్లెలకు జనం
-ఎంజీబీఎస్ నుంచి ఆంధ్రాకు 590 ప్రత్యేక బస్సులు
-పంతంగి, కోర్లపహాడ్ టోల్‌గేట్ల వద్ద వాహనాల రద్దీ



2లో..

# ఫుట్‌బాల్ ఆడిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మే 12 (అక్షరం న్యూస్)
గత కొద్దిరోజులుగా లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. నిన్నటితో ప్రచారానికి తెరపడింది. మరికొద్ది గంటల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఏ పార్టీకి అత్యధికంగా ఓట్లు పడతాయో అని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే సీఎం రేవంత్ మాత్రం ఎలాంటి టెన్షన్ లేకుండా కూల్‌గా ఉన్నారు. నిత్యం ప్రజా పరిపాలన, పర్యటనలు, మీటింగ్‌లతో క్షణం కూడా తీరిక లేకుండా గడిపే సీఎం సరదాగా ఫుట్‌బాల్ ఆడుతూ ఎంజాయ్ చేశారు. అప్పుడప్పుడు రేవంత్ ఫుట్‌బాల్ ఆడటం చూస్తూనే ఉంటాం. తాజాగా ఆదివారం హైదరాబాద్

మిగతా 2లో..

# కాశీ విశ్వనాథుని దర్శించుకున్న మోదీ

వారణాసి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోని ప్రఖ్యాత కాశీ విశ్వనాథ ఆలయాన్ని సోమవారం దర్శించనున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈనెల 14వ తేదీన వారణాసి నుంచి ప్రధాన మంత్రి నామినేషన్ వేయనుండటంతో దీనికి ముందుగానే ఆయన కాశీ విశ్వనాథుని ఆశీస్సులు తీసుకోనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. సాయంత్రం వారణాసిలో మోదీ రోడ్‌షోకు భారీగా ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి.ప్రధానికి ఘనస్వాగతం పలికేందుకు వారణాసి సిద్ధంగా ఉందని, ప్రజలు మరోసారి ఆయనను గెలిపించాలని నిశ్చయిచుకున్నారని కేంద్ర మంత్రి, చాందౌలి లోక్‌సభ నియోజకవర్గం

మిగతా 2లో..



# ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి : ఈసీ




హైదరాబాద్, మే 12 (అక్షరం న్యూస్)
తెలంగాణలో రెండ్రోజుల్లో లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో సీఈఓ వికాస్ రాజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.. మే 13 పోలింగ్ రోజున అన్ని కంపెనీలు ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూన్ 1న సాయంత్రం 6.30 గంటల వరకూ ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం ఉంటుందని, టీవీ ఛానల్స్, వెబ్ సైట్స్, ఇంటర్నెట్ ప్లాట్ ఫామ్స్.. ఇలా ఎక్కడ ఎగ్జిట్ పోల్స్ ఇచ్చినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఏ పార్టీ తరఫున ప్రకటన ఇవ్వాలన్నా ఈసీ అనుమతి తప్పనిసరిగా

మిగతా 2లో..

# నేడే పోలింగ్

ఉదయం 5.30 గంటల నుంచి రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి అసలు ప్రక్రియను ప్రారంభిస్తారు.జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుం ది. పోలింగ్ సందర్భంగా రాష్ట్ర పోలీసులు, ఇతర రాష్ట్రాల పోలీసులు,కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలు మోహరించాయి.

ఓటేసిన 2,08,163 మంది

రాష్ట్రంలో ఇప్పటికే 2,08,163 మంది ఓటేశారు. కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిన హెూం ఓటింగ్ వెసులుబాటుతో దివ్యాంగులు, 85 ఏండ్లు పైబడినవారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1.88 లక్షల మంది ఉద్యోగులు సైతం ఓటేశారు. అన్ని విభాగాలకు చెందిన 2.94 లక్షల మంది పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్నారు. అంతటా ఈవీఎంల ద్వారానే పోలింగ్ జరగనుంది. లోక్‌సభ స్థానాలకు తెలుపు బ్యాలెట్ పేపర్‌ను వినియోగిస్తున్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రాలు : 644

ఓటర్లను ఆకర్షించేందుకు ఎన్నికల సంఘం 644 మోడల్ పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఐదు మోడల్ కేంద్రాలు ఉంటాయి. స్థానికత ఉట్టిపడేలా వీటిని తీర్చిదిద్దారు. 597 కేంద్రాల్లో మహిళలు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 సెంటర్లలో దివ్యాంగులు, 119 పోలింగ్ కేంద్రాల్లో యువతీయువకులే పూర్తిగా విధులు నిర్వర్తించనున్నారు.

పోలింగ్ శాతంపై ఆందోళన

పార్లమెంట్ ఎన్నికలపై ఓటర్లలో అనాసక్తి కారణంగా పోలింగ్ శాతం తగ్గుతుందని అటు రాజకీయ పార్టీలు, ఇటు అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఉండటంతో ఇక్కడ అక్కడ రెండు చోట్ల ఓటు హక్కు ఉన్న వారు ప్రస్తుతం అక్కడే ఓటు హక్కు వినియోగానికి ఆసక్తి చూపుతున్నారు. హైదరాబాద్‌లో పనిచేసే బెంగాల్, ఒడిశా, బీహార్, యూపీ రాష్ట్రాలకు చెందిన కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు కూడా సొంత ఊర్లకు పయనమయ్యారు. ఈ ప్రభావం హైదరాబాద్‌లో ఓటింగ్ శాతంపై పడుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2019 లో దేశంలో అతి తక్కువ ఓటింగ్ శాతం నమోదైన నియోజకవర్గాలుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల జాతీయ స్థాయి టాప్ 50లో నిలిచాయి.

ఎండాకాలం ఏర్పాట్లు

ఎండాకాలం కావడంతో పోలింగ్ కోసం ఈసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కుర్చీలు, టెంట్లు, షామియానాలు, ఫ్యాన్లను అందుబాటులో ఉంచింది. సాయంత్రం 6 వరకు క్యూలో నిలుచుకున్న వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాత్రిపూట ఇబ్బంది పడకుండా లైటింగ్ సౌకర్యం కల్పించింది. వృద్ధులు, దివ్యాంగులకు సేవలందించేందుకు వలంటీర్లను నియమించింది.

ఓటెక్కడుందో తెలుసుకోవాలంటే!

అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పోలింగ్ స్టేషన్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారో అదే కేంద్రంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేలా ఈసీ ఏర్పాట్లు చేసింది. పోలింగ్ కేంద్రాలను మార్చలేదని ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఓటర్లు అయోమయానికి గురికాకుండా ఉండేందుకే కేంద్రాల్లో ఎలాంటి మార్పు చేయలేదని వివరించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రం, సీరియల్ నంబర్లను తెలుసుకునేందుకు ఈసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 1950 నంబర్‌కు %జుజ×% అని టైప్ చేసి ఓటరు కార్డు నంబర్‌ను ఎంటర్ చేసి ఎస్ఎంఎస్ పంపిస్తే పోలింగ్ కేంద్రం, సీరియల్ నంబర్ వెంటనే ఎస్ఎంఎస్ రూపంలో వస్తాయి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఓటరు హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సెర్చ్ యువర్ దగ్గర క్లిక్ చేసి మొబైల్ నంబర్ లేదా ఓటరు కార్డు నంబర్ లేదా ఇతర వివరాలు, లేదా బార్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పోలింగ్ కేంద్రం, సీరియల్ నంబర్ తెలుస్తాయి.

# దారులన్నీ ఏపీ వైపే

**హైదరాబాద్, మే 12 (అక్షరం న్యూస్)**


: ఓట్ల పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో గత రెండు రోజులుగా హైదరాబాద్‌లోని బస్టాండ్లు.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లు కిక్కిరిపోతున్నాయి. ఓవైపు స్కూళ్లు, కాలేజీలకు వేసవి సెలవులు రావడం, మరోవైపు ఎన్నికల తేదీ 13(సోమవారం)కి ముందు రెండ్రోజులు(శని,ఆదివారాలు) సాధారణ సెలవులు కూడా రావడంతో లక్షలాది మంది ఉద్యోగులు, వ్యాపారులు, కూలీపనులు చేసుకునే వారు ఊరిబాట పట్టారు. ఇలా ఏపీ, తెలంగాణలోని జిల్లాలకు వెళ్లే ప్రయాణికులతో ఎంజీబీఎస్, జేబీఎస్.. ఆదివారం సాయంత్రం వరకూ రద్దీగా కన్పించాయి. సొంతూళ్లకు వెళ్లేవారి కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్టు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఏపీలోని పలు జిల్లాలకు ఎంజీబీఎస్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్, ఉప్పల్ ప్రాంతాల నుంచి ఆదివారం రాత్రి 590 స్పెషల్ సర్వీసులు అందుబాటులో ఉంచినట్టు వెల్లడించారు. వాటిలో హైదరాబాద్–విజయవాడ రూట్‌లోని 140 బస్సులకు ముందస్తు రిజర్వేషన్‌కు అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. అలాగే.. హైదరాబాద్ నుంచి తెలంగాణలోని వివిధ జిల్లాలకు 1500కు పైగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అయితే.. బయల్దేరిన వాహనాల కారణంగా ఎల్బీనగర్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వరకూ పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఆదివారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12గంటల దాకా వాహనదారులు ఇబ్బందిపడ్డారు. సాయంత్రం 4 గంటల తర్వాత కూడా మళ్లీ అదే పరిస్థితి కనిపించింది. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మూసాపేట్, మియాపూర్, శేరిలింగపల్లి ప్రాంతాల నుంచి దాదాపు 4.5 లక్షల మంది సొంతూళ్లకు వెళ్లినట్టు అంచనా. ఈ వాహనాలతో యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నంబరు జాతీయ రహదారి కూడా రద్దీగా మారింది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద 16 కౌంటర్లు ఉండగా, విజయవాడ వైపు 10 కౌంటర్ల ద్వారా వాహనాలను అనుమతిస్తున్నారు. సాధారణ రోజుల్లో అక్కడ 30–35 వేల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుండగా, ఆదివారం అదనంగా 15వేల వాహనాలు వెళ్లాయి. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజాలో 12కౌంటర్లలో 7 కౌంటర్లను విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు కేటాయించారు.

రైల్వేస్టేషన్‌లోనూ..

ఓట్ల పండుగ నేపథ్యంలో.. వారం రోజులుగా ఏపీవైపు వెళ్లే రైళ్లు, నగరంలోని ప్రధాన స్టేషన్లు కూడా కిటకిటలాడుతున్నాయి. శుక్ర, శనివారాల్లో అయితే.. ప్రయాణికుల రద్దీ ఇసుకేస్తే రాలనంతగా పెరిగింది. సికింద్రాబాద్ స్టేషన్‌కు రోజూ సగటున 1.6 లక్షల మంది ప్రయాణీకులు వచ్చిపోతుంటారు. శని, ఆది వారాల్లో రోజుకు 2 లక్షల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగించడం విశేషం. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, కర్నూలు, కడప నగరాల వైపు వెళుతున్న రైళ్లకు జనం పోటెత్తారు. శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, కడప వంటి దూరప్రాంతాలకు వెళ్లాల్సినవారు ప్రధానంగా రైలు ప్రయాణాలనే ఎంచుకున్నారు. ప్రయాణానికి ఒకరోజు ముందుగా విడుదల చేసే తత్కాల్ టికెట్ల కోసం రిజిర్వేషన్ కౌంటర్ల వద్ద పడిగాపులు కాశారు. తత్కాల్ కోటాలో కూడా టికెట్లు కూడా దొరకని వారు వెయిటింగ్ లిస్ట్ టికెట్లతోనే ఎక్కేశారు. ఖరీదైన ఏసీ తరగతుల్లోనూ శని, ఆదివారాల్లో 100కు పైగా వెయిటింగ్ లిస్ట్ ఉండడం గమనార్హం.

# నాలుగో దశ పోరులో నువ్వా - నేనా..!

లోక్‌సభ ఎన్నికల నాలుగో దశలో అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష ఇండియా కూటమియేతర పార్టీలపైనే పరిశీలకుల దృష్టి ప్రధానంగా ఉంది. త్రిశంకు సభ (హంగ్ పార్లమెంటు) ఏర్పడిన పక్షంలో (నెల రోజుల క్రితం కంటే ఇది ఇప్పుడు సంభావ్య పరిణామంగా కనిపిస్తోంది) ప్రభుత్వం ఏర్పాటులో ఈ 'అలీన' పార్టీలే కీలక పాత్ర వహించనున్నాయి. మొదటి మూడు దశల ఎన్నికలపై విశ్లేషణలలో మేము సూచించినట్లు ఆ మూడు దశల్లో ఎన్డీఏ 40 సీట్లను కోల్పోయే అవకాశముంది. నాలుగో దశలో ఆ నష్టం మరింతగా వాటిల్లకుండా అడ్డుకట్ట వేసేందుకు ఎన్డీఏ కృతనిశ్చయంతో ఉంది. అంతేకాకుండా ఉత్తరాది, మధ్య భారత రాష్ట్రాలలో సంభవించే నష్టాలను ఉభయ తెలుగురాష్ట్రాలలో భర్తీ చేసుకొనే అవకాశముంది. నాలుగో దశలో ఎన్నికలు జరగనున్న 96 నియోజక వర్గాలలో దాదాపు సగం ఉభయ తెలుగు, రాష్ట్రాలు, ఒడిషాలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ, ఒడిషాలో బిజూ జనతాదళ్ (బీజేడీ), తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఫలితాలను నిర్ణయించనున్నాయి.



మొత్తంగా, ప్రస్తుతం ఎన్డీఏకు ఉన్న 49స్థానాల్లో 42 బీజేపీవి కాగా మిగతా 7 దాని మిత్రపక్షాలవి. ఈ స్థానాలలో అత్యధికం యూపీ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో ఉన్నాయి. 2019లో ఇండియా కూటమి ఈ స్థానాలలో 12 మాత్రమే గెలుచుకోగలిగింది. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు సమస్థాయిలో ఆ స్థానాలు దక్కాయి. ఇక మిగిలిన 35 స్థానాలలో 32 ను 'అలీన' పార్టీలు స్వాయత్తం చేసుకున్నాయి. వాటిలో 32 ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్నాయి. 2019 అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఈ బలాబలాలను పెద్దగా మార్చలేదు. లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్న ఆంధ్ర, ఒడిషాలో మినహా మిగతా రాష్ట్రాలలో ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో వేసినట్టుగానే ఈ నాలుగో దశ పోలింగ్ లో కూడా ఓటు వేసినపక్షంలో ఎన్డీఏకు ప్రస్తుతమున్న 49 కి అదనంగా మరేమీ దక్కవు. ఇండియా కూటమి మరో 10 స్థానాలను అదనంగా గెలుచుకునే అవకాశముంది. దీనితో దాని స్థానాల సంఖ్య 22కు పెరుగుతుంది. ఇక ఏ కూటమితో నూ సంబంధం లేని పార్టీల సంఖ్యా బలం 35 నుంచి 25కు తగ్గిపోనుంది.

ఇక ఇప్పుడు రాష్ట్రాల వారీ ఎన్నికల పోరాటాలపై దృష్టి సారిద్దాం. లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు మరోసారి ఏకకాలంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ 2019లో అటు లోక్ సభ, ఇటు అసెంబ్లీ స్థానాల్లో ఐదింట నాలుగో వంతు సీట్లను సాధించుకుంది. అయితే ప్రస్తుత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీలతో కూడిన కూటమి నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటోంది. రాష్ట్ర పాలక పక్షం ప్రధానంగా తన సంక్షేమ పథకాలపై ఆధారపడుతోంది. ప్రతిపక్ష ఎన్డీఏ కూటమి ప్రజల్లో తీవ్రంగా ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతపై ఆశలు పెట్టుకుంది. రాజధాని వివాదం, కుల సమీకరణాలు, ముఖ్యంగా జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ సొంత సామాజిక వర్గం కాపుల మద్దతు తమకు విశేష లబ్ధి సమకూర్చగలవని ఎన్డీఏ విశ్వసిస్తోంది.

పాలక వైసీపీకి గ్రామీణ ప్రాంతాల్లోను, దక్షిణ రాయలసీమలోను ప్రజాదరణ ఉండగా, టీడీపీ జనసేన–బీజేపీ కూటమికి పట్టణ ప్రాంతాలలోను, ఉత్తరాంధ్రలోను జనబలం బాగా ఉంది. 2019 ఎన్నికలలో సాధించుకున్న ఓట్ల ప్రాతిపదికన చూస్తే, ఈ మూడు పార్టీల కూటమికి ప్రస్తుత లోక్ సభ ఎన్నికలలో 7 సీట్లు అదనంగా లభిస్తాయి. ఈ కూటమికి ప్రస్తుతం ఉన్న 3 సీట్లూ తెలుగుదేశం పార్టీవే. ఎన్డీఏది పైచేయి కావాలంటే 2019లో వచ్చిన ఓట్లకంటే అదనంగా 3.1 శాతం రావాలి. అంతకుమించిన ఓట్ల మొగ్గు సాధించగలిగితే ఈ మూడు పార్టీలకు అది ప్రభంజనం వంటి విజయం అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ చాలా బలహీనంగా ఉంది. 2019లో ఒక శాతం కంటే తక్కువ ఓట్లే సాధించుకున్నప్పటికీ ప్రస్తుత లోక్ సభ ఎన్నికలలో నాలుగో వంతు స్థానాలలో పోటీ చేస్తోంది. ముఖ్యమంత్రి జగన్ సోదరి షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ ఆంధ్రలో తన పూర్వ వైభవాన్ని పునరుద్ధరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్‌కు ఓట్ల లబ్ధి సమకూరినా సీట్ల లబ్ధి కలిగే సూచనలు లేవు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో లభించిన విజయాలను మరింతగా పటిష్ఠం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల హామీలను దాదాపుగా అమలుపరిచినందున ఓటర్లు తమకే ఓటు వేస్తారని కాంగ్రెస్ విశ్వసిస్తోంది. చాలా నియోజక వర్గాలలో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉంది. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న వారిలో మూడింట రెండు వంతుల మంది బీఆర్ఎస్ నుంచి ఇటీవలే బీజేపీలో చేరినవారే. బీఆర్ఎస్ నుంచి తమ పార్టీలోకి ఫిరాయించిన అభ్యర్థుల పలుకుబడి, ఆర్థిక బలం తమకు విశేష లబ్ధిని సమకూర్చనున్నాయని బీజేపీ భావిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలోమంచి ఫలితాలు సాధించిన కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ లో చతికిల బడింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని, వారిని లోక్‌సభకు పోటీ చేయిస్తోంది. ప్రస్తుత ఎన్నికలలో ముస్లిం ఓటర్ల మద్దతు కాంగ్రెస్‌కు విశేషంగా మేలు చేయనుంది. మొత్తం మీద కాంగ్రెస్ గత సార్వత్రిక ఎన్నికలలో గెలుచుకున్న మూడు సీట్లకంటే అదనంగా గణనీయమైన స్థానాలను స్వాయత్తం చేసుకోనుంది. బీజేపీ సైతం తన పాత బలానికి అదనంగా రెండు సీట్లను గెలుచుకునే అవకాశం ఉంది. మజ్లిస్ తన ఏకైక స్థానాన్ని నిలబెట్టుకుంటుంది. బీఆర్ఎస్ ఒకటి లేదా రెండు సీట్లను గెలుచుకోగలుగుతుంది.

ఒడిషాలో నాలుగు లోక్‌సభ, 28 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. బిజూజనతాళ్ కు, బీజేపీ రెండిటికీ విజయావకాశాలు గణనీయంగా ఉన్నాయి. ఈ తూర్పు రాష్ట్రంలో ఇదే మొదటిదశ. మొదటి విడత పోలింగ్ జరగనున్న మరో రాష్ట్రం జార?ండ్ లో నాలుగు లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నాలుగు స్థానాలలో మూడు ఎస్టీ (సింగ్ భమ్, ఖుంటి, లోహార్ దాగ), ఒకటి ఎస్సీలకు రిజర్వ్ అయినవి. ఇండియా కూటమి తదుపరి దశలలో మంచి ఫలితాల సాధించాలంటే ఈ నాలుగు స్థానాలనూ గెలుచుకోవలసి ఉంది. ప్రజాదరణ బాగా ఉన్న ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్‌ను కేంద్రం అరెస్ట్ చేసి జైలుకు పంపినందున ఆయన పట్ల వ్యక్తమవుతున్న సానుభూతి తమకు లబ్ధి సమకూర్చగలదని ఇండియా కూటమి విశ్వసిస్తోంది.ఇండియా కూటమి అదనపు సీట్లు గెలుచుకునే అవకాశాలు పశ్చిమ బెంగాల్ లో బాగా ఉన్నాయి. మధ్యప్రదేశ్, బిహార్ లో కూడా ప్రతిపక్ష కూటమి అదనపు సీట్లు సాధించుకునే అవకాశమున్నది. ఇప్పుడు ఎన్నికలు జరగనున్న 8 స్థానాలలో ఐదింటిని ఇండియా కూటమి, మూడింటిని బీజేపీ 2019లో గెలుచుకున్నాయి. 2021 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికన చూస్తే తృణమూల్ కాంగ్రెస్ గతంలో కంటే మరో మూడు సీట్లను అదనంగా గెలుచుకునే అవకాశముంది.బిహార్‌లో ఎన్నికలు జరగనున్న ఐదు సీట్లు మిథిల ప్రాంతంలో ఉన్నాయి. 2019లో ఇండియా కూటమి ఈ ప్రాంతంలో ఒక్క సీటునూ గెలుచుకోలేక పోయింది. గత అసెంబ్లీ ఎన్నికల ఓట్ల ప్రాతిదికన చూస్తే ఈ ఐదు సీట్లలో కేవలం ఒక్కటి మాత్రమే కాంగ్రెస్ గెలుచుకునే అవకాశముంది. మరో రెండు మూడు శాతం ఓట్లు అదనంగా సమకూరితేనే ఎన్డీఏపై ఇండియా కూటమిది పై చేయి అయ్యే అవకాశముంది. మధ్య ప్రదేశ్‌లో నాలుగో దశ ఎన్నికలు జరగనున్న ప్రాంతాలలో మాళ్వా కూడా ఉంది. గత అసెంబ్లీ ఎన్నికలలో సాధించుకున్న ఓట్ల బలాన్ని నిలుపుకోవడంతో పాటు, ఇండియా భాగస్వామ్య పక్షమైన ఆప్ ఓట్లు కూడా సమకూరితే కాంగ్రెస్‌కు ఈ సారి రెండు ఎస్టీ సీట్లు లభించే అవకాశముంది. ఓట్ల శాతం మరి కొంచెం పెరిగితే మరో స్థానం కూడా కాంగ్రెస్‌కు దక్కే అవకాశం మెండుగా ఉంది.

## సోషల్ మీడియా..రూమర్లపై నజర్

350 అతి సున్నితమైన ప్రదేశాల గుర్తింపు తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల పరిధిలో 350కి పైగా అతి సున్నితమైన ప్రదేశాలను గుర్తించామని డీజీపీ రవిగుప్తా తెలిపారు. మావోస్టులు ప్రభావం అత్యధికంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోనే ఇవి ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలతోపాటు, రాష్ట్ర సరిహద్దుల్లో ఇప్పటికే పారా మిలటరీ బలగాలు మోహరించాయని తెలిపారు. మావోయిస్టు ప్రాంతాల్లో రోడ్ ఓపెనింగ్, ఏరియా డామినేషన్స్, కూంబింగ్ ఆపరేషన్స్ విస్తృతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పాతబస్తీలోని సున్నిత ప్రాంతాలనను సీసీ కెమెరాలతో నిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 9,130కి పైగా కేసులు నమోదు చేశామని, రూ.190 కోట్లకు పైగా నగదు సీజ్ చేశామని డీజీపీ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా లక్ష మందికి పైగా సిబ్బంది బందోబస్తులో ఉన్నారని తెలిపారు. తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక నుంచి అదనపు బలగాలను రంగంలోకి దింపామని వివరించారు.

## ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి : ఈసీ

తీసుకోవాలని స్పష్టం చేశారు.

తెలంగాణలో ఎన్నికలకు 87 వేలకు పైగా బ్యాలెట్ యూనిట్లను వాడామన్నారు. హెూం ఓటింగ్, సర్వీస్ ఓటింగ్ ముగిసిందని తెలిపారు. హెూం ఓటింగ్ తో 21,680 మంది వేయగా.. ఇప్పటి వరకూ ఉన్న సమాచారం ప్రకారం.. 1,88,000 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్లు తెలిపారు. ఇంకా ఎన్ని పోస్టల్ బ్యాలెట్స్ వచ్చాయో పూర్తిగా లెక్కించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో 90 వేల మంది ఎన్నికల విధులలో ఉంటారని, 34,973 మంది ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికేట్ తీసుకుని ఓటు వేస్తారని వివరించారు.

ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవాలంటే 1950 నంబర్ కు స్లిప్ పై ఉన్న నంబర్ ఎస్ఎంఎస్ చేస్తే పోలింగ్ స్టేషన్ డీటెయిల్స్ మొబైల్స్ కు వస్తాయని తెలిపారు. వేసవి దృష్ట్యా పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. పోలింగ్ బూత్ లలో డ్రింకింగ్ వాటర్, ఫ్యాన్లు, కూలర్లు పెట్టాలని బూత్ నిర్వాహకులకు సూచించామని, పారామెడికల్ సిబ్బంది మెడిసిన్ తో అందుబాటులో ఉంటారని తెలిపారు.

## కాశీ విశ్వనాథుని దర్శించుకున్న మోదీ

అభ్యర్థి మహేంద్ర నాథ్ పాండే తెలిపారు. ప్రధాని మోదీ తన సొంత నియోజకవర్గానికి పని చేసినంతగా ఏ ప్రధాని తన నియోజకవర్గానికి పనిచేయలేదన్నారు. కాశీ మొత్తం ప్రధానికి అండగా నిలుస్తోంది, కచ్చితంగా ఈ ఎన్నికల్లో ఆయన గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. వారణాసి నియోజకవర్గం నుంచి మోదీ మూడోసారి పోటీ చేస్తుండగా, ఆయనపై పోటీకి కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ సైతం మూడోసారి బరిలో ఉన్నారు. జూన్ 1న జరిగే ఏడవ విడత ఎన్నికల్లో భాగంగా వారణాసిలో పోలింగ్ జరుగనుంది.

## ఫుట్‌బాల్ ఆడిన సీఎం రేవంత్ రెడ్డి

సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ ఫుట్‌బాల్ ఆడారు. స్టూడెంట్స్‌తో కలిసి గోల్ వేసేందుకు మైదానంలో పరుగులు తీశారు. ఆట మధ్యలో షూ పాడవడంతో పక్కకు వెళ్లిపోకుండా.. షూస్ తీసేసి మరీ.. షూస్ లేకుండానే ఫుట్‌బాల్ ఆటలో మునిగితేలారు సీఎం రేవంత్.

'మేం చెప్పిన వారినే పోలింగ్‌కు తీసుకురండి'... వాలంటీర్లతో వైసీపీ

సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , టీఎమ్ఆర్ఐఈఎస్ ప్రెసిడెంట్ ఫహీం ఖురేషి, హెచ్‌సీయూ, ఎస్‌యూఐ యూనిట్, హెచ్‌సీయూ విద్యార్థులు కూడా ఫుల్‌బాల్ ఆడారు. ఈ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు సీఎం సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏం ఏ ఫహీం, టీ శాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి, ఇతరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి ఫుట్‌బాల్ ఆడటం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యమంత్రి ఫుట్‌బాల్ ఆడటం పట్ల నెటిజన్లు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 5 నెలల్లో రియల్ ధమాల్!

**స్థిరాస్తి రంగంలో భారీ కుదుపులు**

**భూముల క్రయవిక్రయాలపై దెబ్బ**

**సాగు సంక్షోభంతో భూమి ధర డౌన్**

**వ్యాపారుల్లో ఆర్ఆర్ ట్యాక్స్ భయం**

**సర్కారు నిర్ణయాలతో పునరాలోచన**

**అంటే.. తగ్గిపోయినవి దాదాపు లక్ష రిజిస్ట్రేషన్లు!**

**హైదరాబాద్, మే 12 (అక్షరం న్యూస్)**


రాష్ట్రంలో గత డిసెంబర్ వరకు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వర్ధిల్లిన 'రియల్' వ్యాపారంలో ఈ ఐదు నెలల కాలంలో స్తబ్ధత నెలకొన్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధ నిర్ణయాలతో స్థిరాస్తి రంగం కుదేలైంది. ఇది ఇలాగే కొనసాగితే 'తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో నాలుగైదు ఎకరాలు కొనొచ్చు' అని గొప్పగా చెప్పుకున్న మాటలు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని నిపుణులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

తగ్గిన క్రయవిక్రయాలు

అధికారిక గణాంకాల ప్రకారం గత నెలలో స్టాంపులు రిజిస్ట్రేషన్లశాఖ ద్వారా రిజిస్టర్ అయిన వ్యవసాయేతర ఆస్తుల డాక్యుమెంట్ల సంఖ్య 86,534 మాత్రమే. నిరుడు ఈ సంఖ్య 1.55 లక్షలుగా ఉన్నది. నిరుటితో పోల్చితే 56 శాతం మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగాయి. నిరుడు రూ.1100 కోట్ల ఆదాయం రాగా, ఈసారి రూ.930 కోట్లకు పరిమితమైంది. సాధారణంగా ఎన్నికల వేళ రిజిస్ట్రేషన్లు 10–15 శాతం వరకు తగ్గుతుంటాయన్నది బిల్డర్లు, రియల్ వ్యాపారుల మాట. కానీ, ఈసారి ఏకంగా 44 శాతం తగ్గడం దేనికి సంకేతమని ప్రశ్నిస్తున్నారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలోనూ ఇలాంటి వాతావరణమే ఉన్నప్పటికీ ఆ ఏడాది ఏప్రిల్‌లో 1.33 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈసారి మాత్రం వ్యవసాయ, వ్యవసాయేతర రిజిస్ట్రేషన్లు కలిపినా ఏప్రిల్‌లో 1.25 లక్షల రిజిస్ట్రేషన్లు మాత్రమే జరగడం గమనార్హం. 2022 డిసెంబర్ నుంచి 2023 మే 10 మధ్య ఐదు నెలల కాలంలో వ్యవసాయ భూముల అమ్మకం, విరాసత్, భాగపంపకం కలిపి 3.55 లక్షల క్రయవిక్రయాలు జరిగితే, గత డిసెంబర్ నుంచి శుక్రవారం వరకు ఐదు నెలల కాలంలో 2.53 లక్షలు మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగినట్టు గణాంకాలు చెప్తున్నాయి.

కుదేలుకు కారణం ఇదే

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మాసిటీని రద్దు చేసింది. ఆసియాలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ రద్దుతో హైదరాబాద్ దక్షిణ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుదేలైందని పేర్కొన్నారు. కొంతకాలంపాటు భవన నిర్మాణ అనుమతులు, పరిశ్రమలకు అనుమతులు నిలిపివేయడంతో ఈ ప్రభావం కూడా కనిపిస్తున్నదని చెప్తున్నారు. తొమ్మిదేండ్లుగా లేని కరెంటు కోతలు, సాగు, తాగునీటికి ఇబ్బందులు మొదలుకావడంతో కంపెనీలు పునరాలోచిస్తున్నట్టు పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు రైతుబంధు కుదిస్తామని చెప్తుండడం, ప్రాజెక్టుల నిర్వహణపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం, పంటలు ఎండిపోవడం, ధాన్యం కొనుగోళ్లు వంటి పరిణామాలతో సాగుభూములపై పెట్టుబడులు పెట్టడానికి జంకుతున్నారు.



# పోలింగ్‌కు సర్వం సిద్ధం





## –జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల మే 12 (అక్షరం న్యూస్)**

లోక్సభ ఎన్నికలు–2024లో భాగంగా 002 పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకర్గ పరిధిలోని జిల్లాలోని అసెంబ్లీసెగ్మెంట్లలో ఈ నెల 13న జరుగునున్న పోలింగ్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్,
రిసెప్షన్ కేంద్రాలను డి.సి.పి. అశోక్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ సహాయరిటర్నింగ్ అధికారి వి.రాములు, ఎ.సి.పి. ప్రకాష్ తో కలిసి సందర్శించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పంపిణీ ప్రక్రియనుపరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా ఈ నెల 13న నిర్వహించనున్న పోలింగ్ కార్యక్రమం కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలుప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు 002–చెన్నూర్ (ఎస్.సి.) అసెంబ్లీ సెగ్మెంట్లో 227 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి 272 మంది ప్రిసైడింగ్,272 మంది సహాయ ప్రిసైడింగ్, 544 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు, 30 మంది సూక్ష్మ పరిశీలకులు, 28 మందిసెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని, 681 బ్యాలెట్ యూనిట్లు, 227 కంట్రోల్ యూనిట్లు, 227 వి.వి. ప్యాట్లుకేటాయించి 175 బ్యాలెట్, 64 కంట్రోల్, 86 వి.వి. ప్యాట్లను అదనంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్అసెంబ్లీ సెగ్మెంట్లో 96 వేల 19 మంది పురుషులు, 97 వేల 752 మంది మహిళలు, 7 మంది ఇతరులు, 8 మందిఎన్.ఆర్.ఐ., 140 మంది సర్వీస్ ఓటర్లు, 3 వేల 162 మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. 003–బెల్లంపల్లి (ఎస్.సి.)అసెంబ్లీ సెగ్మెంట్లో 227 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి 272 మంది ప్రిసైడింగ్, 272 మంది సహాయ ప్రిసైడింగ్, 544మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు, 33 మంది సూక్ష్మ పరిశీలకులు, 30 మంది సెక్టార్ అధికారులను నియమించడంజరిగిందని, 681 బ్యాలెట్ యూనిట్లు, 227 కంట్రోల్ యూనిట్లు, 227 వి.వి. ప్యాట్లు కేటాయించి 175 బ్యాలెట్, 62కంట్రోల్, 87 వి.వి. ప్యాట్లను అదనంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లో 87 వేల283 మంది పురుషులు, 89 వేల 219 మంది మహిళలు, 12 మంది ఇతరులు, 2 మంది ఎన్.ఆర్.ఐ., 172 మంది సర్వీస్ఓటర్లు, 2 వేల 70 మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. 004–మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లో 287 పోలింగ్కేంద్రాలు ఏర్పాటు చేసి 344 మంది ప్రిసైడింగ్, 344 మంది సహాయప్రిసైడింగ్, 688 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు,32 మంది సూక్ష్మ పరిశీలకులు, 30 మంది సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని, 861 బ్యాలెట్ యూనిట్లు,287 కంట్రోల్ యూనిట్లు, 287 వి.వి. ప్యాట్లు కేటాయించి 219 బ్యాలెట్, 82 కంట్రోల్, 110 వి.వి. ప్యాట్లను అదనంగాకేటాయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లో 1 లక్షా 38 వేల 64 మంది పురుషులు, 1 లక్షా 40వేల 648 మంది మహిళలు, 26 మంది ఇతరులు, 28 మంది ఎన్.ఆర్.ఐ., 365 మంది సర్వీస్ ఓటర్లు, 4 వేల 386మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. ఈ నెల 13వ తేదీ పోలింగ్ రోజున ఉదయం 7 గం॥ల నుండి సాయంత్రం 4గం॥ల వరకు జరుగనున్న లోక్సభ ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని,పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, వాలంటీర్ల ఏర్పాటుతో పాటు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, గర్భిణులు, వయోవృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, ప్రత్యేక వరుస ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కార్యక్రమాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకుపూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, పోలింగ్ సమయంలో ఈ.వి.ఎం.లలో సమస్య తలెత్తినట్లయితే ఓటింగ్లో అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రిసైడింగ్ అధికారులు, సెక్టార్ అధికారుల సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతాన్ని తెలియజేయడం జరుగుతుందని, వెబ్కాస్టింగ్, సి.సి. కెమెరాల ద్వారా పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కేంద్ర రక్షణ దళాలతో పాటు పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తుఏర్పాట్లు చేయడం జరిగిందని, వేసవి దృష్ట్యా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవడంతో పాటుఅత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందనితెలిపారు, పోలింగ్ ముగిసిన అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నియమించబడిన పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఈ.వి.ఎం. లను సీజ్ చేసి బందోబస్తు ఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూమ్లకు తరలించడం జరుగుతుందని,ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగం, రాజకీయ పార్టీలు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్.





**నిజామాబాద్ మే 12 (అక్షరం న్యూస్)**

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం సందర్శించారు. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి డిచ్పల్లి సీఎంసీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎం ల పనితీరును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సహాయ ఏఆర్ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

**కట్టుదిట్టమైన భద్రత నడుమ కౌంటింగ్ హాల్ స్ట్రాంగ్ రూం కు పోస్టల్ బ్యాలెట్ల తరలింపు..**

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపు కేంద్రమైన సీఎంసీ కళాశాలలోని స్ట్రాంగ్ రూం కు ఆదివారం తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్వీయ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల నుండి వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను ముందుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని స్ట్రాంగ్ రూంలో భద్రపర్చగా, వాటిని పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రత్యేక కంటైనర్ వాహనంలో ఆదివారం కౌంటింగ్ సెంటర్ స్ట్రాంగ్ రూం కు చేర్చారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ తో పాటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్లను జాగ్రత్తగా భద్రపర్చి, స్ట్రాంగ్ రూంకు సీల్ వేశారు.

# ఇబ్బందులు కలగకుండా పోలింగ్ నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**హుజూరాబాద్ మే 12 (అక్షరం న్యూస్)**

హుజురాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, కరీంనగర్ పార్లమెంట్ ఆర్వో పమేలా సత్పతి అన్నారు. ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం ల డిస్ట్రిబ్యూషన్స్ సెంటర్ ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న 305 పోలింగ్ స్టేషన్లకు కావలసిన సిబ్బందిని పోలీసులను పంపించాలని సూచించారు. ఎన్నికల విధులకు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈవీఎం సెంటర్లలో జరుగుతున్న ఏర్పాట్లను ఆర్డీవో రమేష్ బాబు, ఏఆర్వో విజయ్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరును మాస్టర్ ట్రైనర్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆమె సెక్టోరల్ సెంటర్లకు వెళ్లి ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. వారికి అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఈవీఎంలను పంపించడం, తిరిగి భద్రపరచడం ఇలాంటి విషయాలపై ఆర్డీవో, ఏఆర్వో ను అడిగి తెలుసుకున్నారు. అలాగే హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలీస్ క్యాంపును జిల్లా సిపి అభిషేక్ మహంతి సందర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ లో నియమించిన సిబ్బందిని ఇతర వివరాలను ఆయన ఏసీపీని అడిగి తెలుసుకున్నారు



# దేశమంతా 200 యూనిట్ల ఉచిత విద్యుత్

### అగ్నిపథ్ పథకం రద్దు... రైతులకు కనీస మద్దతు ధర
### పది గ్యారెంటీలను ప్రకటించిన ఆప్ అధినేత కేజ్రీవాల్



న్యూఢిల్లీ, మే 12: 'నన్ను అరెస్టు చేసి ఆప్‌ను విచ్ఛిన్నం చేయాలని, ఆప్ ప్రభుత్వాన్ని కూలదోయాలన్న బీజేపీ కుట్ర భగ్నమైంది. నా అరెస్టుతో ఆప్ మరింత బలపడింద'ని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాను జైలులో ఉన్నప్పుడు ఆప్ ఎమ్మెల్యేలను, నాయకులను బీజేపీ సంప్రదించిందని తెలిపారు. కానీ వారెవరూ బీజేపీ కుట్రలను సాగనివ్వలేదని, ఆప్‌ను వీడి వెళ్లలేదన్నారు. 'దేశం మిమ్మల్ని చూసి గర్వపడుతోంద'ని తన పార్టీ ఎమ్మెల్యేలను అభినందించారు. ఆదివారం కేజ్రీవాల్ వారితో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో లోక్‌సభ ఎన్నికలకు పది గ్యారెంటీలను ప్రకటించారు. కేంద్రంలో 'ఇండియా' అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తామని, ఢిల్లీలో మాదిరిగా 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారు. ఢిల్లీలో చేసినట్టే దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తామని తెలిపారు. ఢిల్లీ మోడల్‌లో దేశమంతటా మారుమూల ప్రాంతాలతో సహా 'మొహల్లా క్లినిక్'లు ఏర్పాటు చేస్తామన్నారు. చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని విడిపిస్తామన్నారు. స్వామినాథన్ కమిటీ నివేదికకు అనుగుణంగా రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామన్నారు. ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర ప్రతిపత్తి కల్పిస్తామన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బీజేపీ అవినీతిపై దేశవ్యాప్తంగా దాడులు చేయిస్తామని, జీఎస్టీని సరళం చేస్తామని కేజ్రీవాల్ తెలిపారు. అయితే, ఈ గ్యారెంటీలను 'ఇండియా' భాగస్వామ్య పక్షాలతో చర్చించలేదని, అందుకు సమయం దొరకలేదని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. తాను ప్రధాని పదవి రేసులో లేనని స్పష్టం చేశారు. తర్వాత, కేజ్రీవాల్ పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్‌తో కలిసి ఢిల్లీలో ఆప్ లోక్‌సభ అభ్యర్థుల తరఫున రోడ్ షో నిర్వహించారు.

# రాహుల్ వయస్సంత సీట్లైనా రావు

## పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌ను ఉద్దేశించి మోదీ

న్యూఢిల్లీ, మే 12: ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గతంలో ఎన్నడూ రానంత తక్కువ సీట్లు వస్తాయని ప్రధాని మోదీ అన్నారు. ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వయస్సును గుర్తు చేస్తూ.. "రాహుల్‌కు యాభై ఏళ్లు దాటాయి. కానీ, కాంగ్రెస్ పార్టీకి అన్ని సీట్లు కూడా రావు" అని వ్యాఖ్యానించారు. అవినీతి అనేది ఇండియా కూటమిలోని ఉమ్మడి తత్వం అని, అదే ఆ పార్టీలను కలిపిందని మోదీ ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ప్రభుత్వం అవినీతిని పూర్తిస్థాయి బిజినెసగా మార్చిందని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌ను ఆ పార్టీ 'కుటీర బాంబుల పరిశ్రమ'గా మార్చివేసిందని మండిపడ్డారు. "ప్రతి ఇంటికి మంచి నీళ్లు అని మేం అంటుంటే.. ప్రతి ఇంటిలో బాంబు అని వాళ్లు మాట్లాడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఆదివారం బెంగాల్‌లోని హౌరా, బారక్‌పూర్, హుగ్లీలో ఎన్నికల ర్యాలీల్లో పాల్గొని ప్రసంగించారు. అక్రమ వలసదారుల సంక్షేమమే టీఎంసీ ఎజెండా అని, సీఎం మమతా బెనర్జీ బెంగాల్ రాష్ట్ర ప్రజలను పట్టించుకోవడం ఎప్పుడో మానేశారని ఆరోపించారు. ఇక్కడ హిందువులు రెండో తరగతి పౌరులుగా మారిపోయారని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో హిందువులు రామనామం పలకడాన్ని, రామనవమి పండుగను చేసుకోవడాన్ని కూడా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇటీవల ఓ టీఎంసీ ఎమ్మెల్యే హిందువులను భాగీరథి నదిలో పడేస్తాం అన్నారు. వాళ్లకు అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది?" అని ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ మండిపడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు టీఎంసీ లొంగిపోయిందన్నారు. తాను బతికి ఉండగా సీఏఏను ఎవరూ రద్దు చేయలేరని మోదీ అన్నారు. సీఏఏ అనేది పౌరసత్వం ఇవ్వడానికే తప్ప, లాక్కోవడానికి కాదన్నారు.

సందేశ్‌ఖాలీలో టీఎంసీ కొత్త నాటకం

సందేశ్‌ఖాలీలో టీఎంసీ కొత్త నాటకానికి తెరతీసిందని మోదీ ఆరోపించారు. సందేశ్‌ఖాలీ స్థానిక బీజేపీ నేత అక్కడి మహిళల నుంచి ఖాళీ కాగితాలపై సంతకాలు తీసుకొని, ఆ తర్వాత వాటిపై టీఎంసీ నేతలకు వ్యతిరేకంగా ఫిర్యాదులు రాసి పోలీసులకు ఇస్తున్నట్లు తాజాగా వీడియోలు వైరల్ అయ్యాయి. వీటితో పాటు సందేశ్‌ఖాలీలో ఆందోళనలు చేయాలంటూ మహిళలకు బీజేపీనే రూ.2వేల చొప్పున పంచిందని, స్థానిక బీజేపీ నేతనే ఈ విషయాన్ని చెప్పినట్లు మరికొన్ని వీడియోలు వైరల్ అయ్యాయి. వీటిని ఉద్దేశించి మోదీ ఆ వ్యాఖ్యలు చేశారు. సందేశ్‌ఖాలీ మహిళలను టీఎంసీ గూండాలు బెదిరిస్తున్నారన్నారు. "సందేశ్‌ఖాలీలోని తల్లులకు, చెల్లెళ్లకు టీఎంసీ ఏం చేసిందో మనందరం చూశాం. కేవలం నిందితుని పేరు షాజహాన్ షేక్ అని పేరు ఉన్నందుకే ఇదంతా జరుగుతోంది. కానీ, టీఎంసీకి భయపడకండి. దోషులెవరినీ వదలబోం" అని మోదీ అన్నారు.

మంచి పాలన అందించాం

ఈ పదేళ్లలో మంచి పాలనను అందించడం వల్లనే ఎన్నికల ముందు బీజేపీ ఎటువంటి జనాకర్షక విధానాలను ప్రకటించలేదని మోదీ చెప్పారు. పదేళ్ల పాలనలో నిజమైన అభివృద్ధిని ఈ ప్రపంచానికి చూపించామన్నారు. ఆదివారం ఓ జాతీయ వార్తా సంస్థకు మోదీ ఇంటర్వ్యూ ఇచ్చారు. తన అడ్డును రాజకీయంగా తొలగించుకోవడానికే ఇన్నాళ్లుగా విపక్షాలు ప్రయత్నిస్తూ వచ్చాయని ఈ సందర్భంగా విమర్శించారు. పేదలను కేంద్రంగా చేసుకుని తాము నిర్వహించిన కార్యక్రమాల వల్ల గత పదేళ్లలో 25 కోట్లమంది దారిద్ర్యరేఖ నుంచి బయటపడ్డారని వివరించారు. కేవలం ఐదేళ్ల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని బీజేపీ ఈ ఎన్నికల్లో పోటీచేయడం లేదని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిలపడం లక్ష్యంగానే తలపడుతోందని తెలిపారు.



# ఓటు హక్కు భారం కాదు.. బాధ్యత

- జిల్లాలో 100% ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి..
- పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు...
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం/ మే 12/ అక్షరం న్యూస్ :

జిల్లాలో జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు భారం కాదు, బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని చెప్పారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. జిల్లాలో 100% ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఫ్యాన్‌లు తదితర సౌకర్యాలు అన్ని కల్పించామన్నారు. జిల్లాలో ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు

# 2500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

- జిల్లా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి...
- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు :
- జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్....
- ఎస్పీ రోహిత్ రాజు...



భద్రాద్రికొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /మే 12/అక్షరం న్యూస్ :

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 2500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 971 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం, ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ, సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని, ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కావున ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పత్తి ప్రవీణ్ కుమార్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 12 / అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్ పత్తి ప్రవీణ్ కుమార్ ఆదివారం పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛతో పాటు అభివృద్ధి కూడా బాగా పెద్ద ఎత్తున చేస్తున్నారని తమ ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, ఇతర నాయకుల పై నమ్మకం ఉందని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పత్తి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ అనిల్ యాదవ్, తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఫహిమోద్దీన్ ఖురేషి, కౌన్సిలర్లు జి.విజయబాబు, మైలారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గండిపేట మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, దుద్దు కిరణ్ , గండిపేట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది





ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా...


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,/కొత్తగూడెం/ మే 12/ అక్షరం న్యూస్ : - పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదివారం పరిశీలించారు. కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి 253 పోలింగ్ కేంద్రాలకు గాను శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలోని 253 పోలింగ్ కేంద్రాలకు గాను 1212 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించామని, దానిలో పిఓలు 303, ఏపీవోలు 303, ఓపిఓలు 606 మందిని ఎన్నికల విధులు నిర్వహించుటకు గాను కేటాయించామని తెలిపారు. సామాగ్రి, ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేర్చుటకు గాను 49 బస్సులను అందుబాటులో ఉంచామని, అదనంగా 3 బస్సులను అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేపట్టామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అన్ని సదుపాయాలు, త్రాగునీరు, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి షామీయానాలు ఇతర వస్తువులు ఏర్పాటు చేయగా, పిఓలు, ఏపీవోలు ఓపిఓలతో కూడిన బృందాలని హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది సరిచూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన మా దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, చుంచుపల్లి డిప్యూటీ తాసిల్దార్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీరుగారుతున్న మహాలక్ష్మి పథకం





- కర్నూలు వెళ్లడానికి చార్జీలు వసూలు చేస్తున్న ఆర్టీసీ అధికారులు
- అధికారుల తీరుపై మండి పడుతున్న మహిళ ప్రయాణికులు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 12 / అక్షరం న్యూస్ :

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత రవాణ పథకం నీరుగారిపోతుంది. ఆర్టీసీ అధికారులు ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నారు. ఆర్టీసీ అధికారులకు టార్గెట్లు ఉండడంతో వాటిని పూర్తి చేయడానికి మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకోకుండా అడ్డు తగులుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహిళలు వారి వారి సొంత గ్రామాలకు వెళ్లడానికి బస్సులను ఆశ్రయిస్తుంటే ఆర్టీసీ అధికారులు టికెట్లు తీసుకోవాలంటూ అడగడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ చౌరస్తాలో నుంచి కర్నూల్ వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సుల్లో అధికారులు టికెట్లు తీసుకోవాలంటూ కోరారు. ఒక్కో టికెట్ రూ.440 పెట్టి కొనాలంటూ చెప్పడం తో మహిళ ప్రయాణికులు కంగుతిన్నారు. అసలే ఎన్నికల కోసం ఓటు వేసేందుకు వెళు_న్న మహిళ ప్రయాణికుల వద్ద టికెట్ల కోసం డబ్బులను అడగడంతో మహిళలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కల్పించిన పథకాన్ని వినియోగించుకోవడానికి తమకు హక్కు లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు ఇలా బాహాటంగా టికెట్లు కొనుగోలు చేయాలని మహిళలను కోరడంతో మహిళలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఎన్నికల కోసం ఊరు వెళ్తుంటే ఎలా చార్జీలు వసూలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. అంటే ప్రభుత్వం పథకాన్ని అమలు చేయడం లేదా అంటూ ప్రశ్నలు ఇప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్టీసీ తీరు మార్చుకునేలా చేయాలని కోరుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కైరం కొండ వినోద్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 12 / అక్షరం న్యూస్ : గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కైరం కొండ వినోద్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణలో విజయం సాధించిన కొద్ది రోజుల్లోనే ఐదు గారెంటీలను రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే మాట మీద నిలబడి ఉంటుందన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి...ఏ ఎస్పీ పరితోష్ పంకజ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 12 /అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి భద్రాచలం డివిజన్ లో గల 117 పోలింగ్ కేంద్రాలలో భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను ఏర్పాటు చేసినట్లు భద్రాచలం ఏ ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ వెల్లడించారు. భద్రాచలం డివిజన్ ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది. భద్రాచలం డివిజన్ లో 1300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయటం జరిగినది రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగబోయే ఓటింగ్ లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఎలాంటి ప్రచార బోర్డులు, లౌడ్ స్పీకర్ లు ఏర్పాటుచేయకూడదు, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదు ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించ గలరు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదు. పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ,సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరుచున్నము. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు

**మాతృమూర్తులకు ఘన సన్మానం**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 12 /అక్షరం న్యూస్ :జాతీయ మాతృ దినోత్సవ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలో మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ ఈ సృష్టికి కారణమైన మాతృమూర్తిని ప్రతి ఒక్కరు ప్రేమించి గౌరవించాలని కోరారు. ఈ సృష్టిలో మాతృత్వం కంటే తీయనైనది మరొకటి లేదని అభిప్రాయపడ్డారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మరో ప్రాణికి జన్మనిచ్చేది ఒక మాతృ మూర్తినని అన్నారు. ఇటీవల కాలంలో కన్నతల్లులను అనాధాశ్రమంలో చేర్చడం అంతకంతకు పెరిగిపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లికి సేవ చేస్తే ఆ భగవంతుడికి సేవ చేసినట్టేనని ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జాతీయ అధ్యక్షులు డివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశాల అనుసారం మాతృ దినోత్సవ వేడుకలను నిర్వహించడంతోపాటు మాతృమూర్తులను ఘనంగా సన్మానించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం భద్రాచలం పట్టణంలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫోపోయారు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవజాత శిశువులకు దుస్తులు పంపిణీ

**ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పేద ప్రజలకు నర్సులు చేస్తున్న సేవ మరువలేనిది**
**ఆర్.ఎం.ఓ డాక్టర్ వై రాజశేఖర్ రెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 12 /అక్షరం న్యూస్ :

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం మరియు మదర్స్ డే సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నవజాత శిశువులకు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వై రాజశేఖర్ రెడ్డి , సీనియర్ నర్సు దుర్గ భవాని చేతుల మీదుగా ఒక్కొక్క శిశువుకి రెండు జతలు చొప్పున 30 మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పిల్లల వైద్య నిపుణులు ఆర్.ఎం.ఓ వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ నర్సులు దినోత్సవం సందర్భంగా నవజాత శిశువులకు దుస్తులు పంపిణీ చేసిన నిర్వాహకులను మదర్ థెరిస్సా ట్రస్ట్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వైద్యరంగంలో కీలకమైన నర్సు మృతికి గౌరవాన్ని హుందాతనాన్ని తీసుకువచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం మే 12వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని తెలియజేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దులకు కేంద్ర బిందువైన భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని నర్సులు నిజంగా సేవామూర్తులే అని సేవలను కొనియాడారు. రోగి ఆస్పత్రికి వచ్చిన దగ్గర నుంచి కోలుకుని ఇంటికి వెళ్లేవరకు వెన్నంటే ఉండి సేవలు చేస్తారు. కరోనా సమయంలో వైద్యులతో పాటు నర్సులు చేసిన సేవలు వెలకట్టలేనివి. వైద్యులు ఇచ్చే మందులు, చికిత్సతో పాటు రోగి ఒక వ్యాధి నుండి కోలుకోవడానికి సరైన సంరక్షణ ఎంతగానో దోహదం చేస్తుందనీ తెలిపారు. ఇందులో 24 గంటలూ రోగి సంరక్షణలో నిమగ్నమైన వైద్యుల కంటే నర్సులదే పెద్ద బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల.మురళి , ట్రస్ట్ సభ్యులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, బూరం.నవీన్ , సాయి కుమార్, జయరాం హాస్పిటల్ నర్సు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఏజెన్సీలో ఎన్నికలకు సర్వం సిద్ధం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 12/ అక్షరం న్యూస్ : భద్రాచలం నియోజకవర్గం లోని పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని సెక్టార్లవారీగా సంబంధిత పోలింగ్ స్టేషన్లకు భద్రత నడుమ సిబ్బందిని తరలించడం జరిగిందని 119-భద్రాచలం (ఎస్ టి ) నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి/ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. ఆదివారం నాడు భద్రాచలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సామాగ్రి సెక్టర్ల వారీగా పోలీసు బందోబస్తుతో పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం నాడు జరిగే ఎంపీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మారుమూల మండలాల చర్ల, దుమ్ముగూడెం సెక్టార్లకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లకు ప్రత్యేక పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాల సెక్యూరిటీతో ముందుగా పంపించడం జరిగిందని అన్నారు. ప్రతి సెక్టార్ రూటులవారీగా పోలింగ్ స్టేషన్లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి రె బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 176 పోలింగ్ స్టేషన్లకు గాను 25 మంది సెక్టర్ అధికారులు,120 మంది మైక్రో అబ్జర్వర్లు ,ప్రతి పోలింగ్ స్టేషన్కు పిఓలు, ఏపీవోలు, ఓపిఓలు మరియు రిజర్వుగా పోలింగ్ సిబ్బందితో 844 మందిని నియమించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్లకు ఎండాకాలం ను దృష్టిలో పెట్టుకొని గ్లూకోస్ డిపాకెట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రతి పోలింగ్ స్టేషన్ కు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, పోలింగ్ స్టేషన్లలో నియమించబడ్డ సిబ్బందికి ముందుగా పోలింగ్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని, వారు సామాగ్రి సరిచూసుకున్న అనంతరం రాజకీయ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదం(స్ట్రాంగ్ రూమ్) సిల్ తీసి ఈవీఎం మిషన్లను పోలింగ్ సిబ్బందికి ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, సంబంధిత పోలింగ్ సిబ్బంది వారి వారి పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత 13 వ తేదీనాడు జరిగే ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఈరోజు సాయంత్రం వరకు పూర్తి చేసుకోవాలని, 13 వ తేదీ ఉదయం 5:30 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మార్క్ ఫోల్ నిర్వహించాలని, అనంతరం సెక్టరల్ ఆఫీసర్ల సమక్షంలో ఈవీఎం మిషన్ సిల్ వేసి ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని , సాయంత్రం పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు గనక ఉంటే ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ సెక్టర్ ఆఫీసర్ల సమక్షంలో తిరిగి తీసుకురావాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏ చిన్న సమస్య వచ్చినా సొంతంగా నిర్ణయం తీసుకోవద్దని, ఏ సమస్య ఉన్న సంబంధిత సెక్టరల్ అధికారికి మరియు ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ ఏజెంట్ల ద్వారా టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు గురించి సమస్య వస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో పోలింగ్ స్టేషన్లలో సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని దగ్గర ప్రత్యేక యాప్ ద్వారా, ప్రతి రెండు గంటలకు ఒకసారి అన్ని పోలింగ్ స్టేషన్ల నుండి సంబంధిత సెక్టరల్ అధికారులు పురుషులు, స్త్రీలు వేరువేరుగా పోలింగ్ సరళినీ తప్పనిసరిగా ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. సెక్టరల్ అధికారుల నుండి మొదలుకొని పి ఓ లు, ఏపీవోలు ,ఓపిఓలు మరియు పోలింగ్ స్టేషన్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా సహకరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్,నయాబ్ తాసిల్దార్ ఎలక్షన్ మహీధర్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా మొరం దందా..

# అనుమతులు లేకుండా తవ్వకాలు

- **శంకరపట్నం లో ఆగని మొరం అక్రమ వ్యాపారం.**
- **సెలవు దినాల్లో జోరుగా సాగిస్తున్న వైనం.**



శంకరపట్నం/కరీంనగర్/మే 12( అక్షరం న్యూస్ )

శంకరపట్నం మండలంలో మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నది. సెలవు దినాలతో పాటు రాత్రి వేళల్లోనూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మొరం తరలిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి సంబంధించిన బడా నేత, ప్రతిపక్ష బడా నేత కనుసైగల్లో ఇంత జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండల పరిధిలోని కరీంపేట ఎస్సారెస్పీ కాలువకు కూత దూరంలో ప్రభుత్వ భూమిలో కేశవపట్నం గ్రామానికి సంబంధించిన ప్రముఖ జెసిబి యజమాని రేయి పగలు తేడా లేకుండా మొరం తవ్వి ట్రాక్టర్ల తో మొరం ను తరలిస్తున్నారు. ఇటీవల రెవెన్యూ అధికారుల మండల పరిధిలోని ఓజెసిబి యజమానికి జరిమానా విధించిన మొరం మాఫియా ఆగకపోవడంతో మండలంలో పలు రకాలుగా విమర్శలు వెల్లువిస్తున్నారు. రెవెన్యూ అధికారులు, ఎస్సారెస్పీ అధికారుల సమన్వయ లోపంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న అధికారులకు స్థానికుల నాయకుల నుండి భారీ మొత్తంలో ముడుపులు ముడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎస్సారెస్పీ రెవెన్యూ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## జర్నలిస్ట్ యర్రంశెట్టి కృష్ణ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మే 12 /అక్షరం న్యూస్ : పట్టణానికి చెందిన మనం దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ యర్రంశెట్టి కృష్ణ తను పనిచేసే మనం దినపత్రికలో ఉత్తమ కథనాలు గాను అవార్డు పొందిన సందర్భంగా, ఆదివారం నాడు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య యర్రంశెట్టి కృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి కత్తి మీద సాము లాంటిది. ప్రతినిత్యం సమాజం జరిగే మంచి, చెడులను విశ్లేషించి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారిదిగా పనిచేసే నిత్య శ్రామికులు జర్నలిస్టులు అని వీరయ్య అన్నారు. ప్రతి జర్నలిస్ట్ తమ తమ సంస్థలలో గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతరాల రవికుమార్, మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు( టీవీ) టిడిపి మహబూబాద్ పార్లమెంట్ నియోజక కన్వీనర్ కొడాలి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎస్.కె అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**జనగామ సౌత్ జోన్ డీసీపీ సీతారాం**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 12 : పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా సాగేందుకు ప్రతీఒక్కరూ సహకరించాలని జనగామ సౌత్ జోన్ డీసీపీ సీతారాం కోరారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు కంచనపల్లి తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన ప్రతీ ఒ క్కరూ ఓటు వేయాలన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించి పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బెల్టు షాపుల్లో మద్యాన్ని విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీసీపీ వెంట జనగామ రూరల్ సీఐ (రఘునాదపల్లి) శ్రీనివాస్ యాదవ్, ఎస్సై దూదిమెట్ల నరేష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసు పరిశోధనలో

హైదరాబాద్,మే12(((అక్షరం న్యూస్)
'ఆర్.ఎక్స్ 100' 'మంగళవారం' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది పాయల్ రాజ్‌పుత్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రక్షణ'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో ప్రణదీప్ ఠాకూర్ తెరకెక్కిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. 'క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ కథాంశమిది. పాయల్ రాజ్‌పుత్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుంది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఆమె పాత్ర సాగుతుంది. ఒక హత్యా నేరానికి సంబంధించిన పరిశోధనలో ఎలాంటి మలుపులు చోటుచేసుకున్నాయనేది ఆసక్తిని రేకెత్తిస్తుంది. నటిగా పాయల్ రాజ్‌పుత్‌కు కొత్త ఇమేజ్‌ను తీసుకొచ్చే చిత్రమిది' అని దర్శకుడు తెలిపారు. రోషన్, మానస్, రాజీవ్ కనకాల, వినోద్‌బాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అనిల్ బండారి, సంగీతం: మహతి స్వరసాగర్, నిర్మాతలు: ప్రకాష్ జోసెఫ్, రమేష్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: శరద్‌వాఘ్రే, నిర్మాణం, దర్శకత్వం: ప్రణదీప్ ఠాకూర్.

## ఎంతకాలమైందో చూసి...



హైదరాబాద్,మే12(((అక్షరం న్యూస్)
దాదాపు రెండు దశాబ్దాల క్రితం సూపర్ స్టార్ మహేష్ సరసన టక్కరి దొంగ చిత్రంలో నటించింది బిపాసబసు. ఇప్పటి వయసు 46 ఏళ్లు. ఇప్పటికీ నవయవ్వన రూపంతో టీనేజర్ నే తలపిస్తోంది ఈ అందాల నటి. దాదాపు రెండు దశాబ్దాల క్రితం సూపర్ స్టార్ మహేష్ సరసన 'టక్కరి దొంగ' చిత్రంలో నటించింది బిపాసబసు. టోన్డ్ బాడీ, అందమైన కళ్లతో ఈ భామ మాయ చేసింది. అయితే టక్కరిదొంగ పరాజయం బిపాసాను నిరాశపరిచింది.. హీరోయిన్ నటిస్తూనే టీవీ నటుడు కరణ్ సింగ్ గ్రోవర్ ని బిపాసా పెళ్లాడింది. ప్రస్తుతం ఈ జంటకు దేవి అనే కుమార్తె ఉంది. . బిపాసా పెళ్లి తర్వాతా వేడెక్కించే ఫోటోషూట్ల విషయంలో ఎక్కడా తగ్గలేదు. బిప్స్ బీచ్ వెకేషన్స్ లో చెలరేగడం కొత్తేమీ కాదు. తాజాగా అలాంటి ఒక స్పెషల్ ఫోటోషూట్ నుంచి బిపాసా లుక్ ఒకటి అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇది బీచ్ వెకేషన్.. పూల్ సైడ్ ట్రీట్.. నేను సూర్య రశ్మిని ఎంచుకున్నాను.. నన్ను నేను ప్రేమిస్తున్నాను%ొ% బిపాసా చాలా వేడిగా ఉందంటూ పలువురు కాంప్లిమెంట్లు ఇచ్చారు.

## ఆరబోత ఆపేదే లే..


హైదరాబాద్,మే12(అక్షరం న్యూస్)



'బద్రి' చిత్రంతో తెలుగు వారికి సుపరిచితమైన బాలీవుడ్ బ్యూటీ అమీషా పటేల్. తెలుగులో పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి అగ్ర కథానాయకుల సరసన నటించిన ఈ బ్యూటీ ఆ తర్వాత బాలీవుడ్ కే పరిమితమైన సంగతి తెలిసిందే. హిందీ, మరాఠా చిత్రాల్లో నటిస్తూ బిజీ అయింది అమీషా ఇటీవలే గదర్ 2 (గదర్ సీక్వెల్) ఘనవిజయంతో మరోసారి అమీషా పేరు మార్మోగింది.
సన్నీడియోల్- అమీషా పటేల్ జోడీకి కెరీర్ లో మరపురాని అపూర్వ విజయం దక్కింది. ఆ తర్వాత ఎడాపెడా సినిమాలకు సంతకాలు చేసింది అమీషా. మరోవైపు సోషల్ మీడియాల్లోను ఈ బ్యూటీ మరింత స్పీడ్ పెంచింది. తాజాగా అమీషా పటేల్ షేర్ చేసిన స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ సింపుల్ గా ఎల్లో టూపీస్ లో అందాలు ఆరబోసిన తీరు యువతరంలో హాట్ టాపిక్ గా మారింది. అమీషా లేటు వయసులో ఘాటు అందాలు ఎర వేస్తోంది!! అంటూ ఘాటైన కామెంట్లు చేస్తున్నారు నెటిజనం. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

## 40 ఏళ్ల రామ చిలక..

హైదరాబాద్,మే12((అక్షరం న్యూస్)



శ్రియను ఇప్పటి వరకు ఎన్నో అందాల ఆరబోత ఫోటోల్లో చూశాం. కానీ ఇంతటి ఆకర్షణీయమైన ఫోటో మాత్రం వాటిల్లో ఏది లేదు. గ్రీన్ డ్రెస్ లో థైస్ అందాలను చూపిస్తూ శ్రియ చేసిన ఈ షో కు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అనడంలో సందేహం లేదు. చూపు తిప్పుకోనివ్వకుండా చేసే ముద్దుగుమ్మ అందాల శ్రియ ఫోజ్ కు అలా చూస్తూ ఉండి పోవాల్సిందే. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి నిరూపితం అయ్యింది. ఆకట్టుకునే అందం తో పాటు కవ్వించే చూపులు ఈ అమ్మడి సొంతం. హంస మాదిరిగా అందాల ఆరబోత చేయడంతో పాటు, ఆకట్టుకునే అందాల ఫోజ్ లతో ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం వల్లే నాలుగు పదుల వయసు దాటినా, సినిమాల్లో ఎక్కువ ఆఫర్లు రాకున్నా కూడా శ్రియా ఇంకా స్టార్ గానే వెలుగు వెలుగుతోంది. సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఈ అమ్మడు మెల్ల మెల్లగా సినిమాలు చేస్తూ ఉంది. అయితే ఆశించిన స్థాయిలో ఈ అమ్మడికి పెద్ద సినిమాల్లో ఫుల్ లెంగ్త్ రోల్స్ రావడం లేదు. వయసు పెరిగిన కారణంగా శ్రియ సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టాలని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలా మాట్లాడిన వారికి ఈ ఫోటోలు సమాధానం.

# ఆస్కార్ శతాబ్ది ఉత్సవాలకు 4వేల కోట్లు!



హైదరాబాద్,మే12((((అక్షరం న్యూస్)
ప్రపంచ సినిమాలో ఆస్కార్ పురస్కారాలను తలమానికంగా భావిస్తారు. వివిధ దేశాలకు చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఆస్కార్‌ను గెలుచుకోవడం తమ లైఫ్‌టైమ్ డ్రీమ్‌గా చెప్పుకుంటారు. అంతటి పేరుప్రఖ్యాతులు కలిగిన ఆస్కార్ పురస్కారాల శతాబ్ది ఉత్సవాల కోసం సన్నాహాలు మొదలయ్యాయి. 2028లో నిర్వహించనున్న ఆస్కార్ అవార్డుల వందో వేడుక కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆస్కార్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా 500 మిలియన్ డాలర్లను (దాదాపు నాలుగువేల కోట్లు) సేకరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే వంద మిలియన్ల డాలర్లను సేకరించామని, ప్రపంచ సినిమా చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయేలా ఈవెంట్‌కు సన్నాహాలు చేస్తున్నామని ఆస్కార్ కమిటీ సీఈఓ బిల్ క్రామోర్ ఇటీవలే వెల్లడించారు. గత మార్చిలో 96వ ఆస్కార్ పురస్కారాల ప్రదానోత్సవం జరిగిన విషయం తెలిసిందే. 97వ ఆస్కార్ అవార్డుల వేడుక వచ్చే ఏడాది మార్చి 2న జరగనుంది.

## ఆత్మల నేపథ్య కథాంశంతో..

ఆత్మల నేపథ్య కథాంశంతో..
సాయివిజ్ఞి సంస్థ రూపొందించిన చిత్రం 'అక్కడవారు ఇక్కడ ఉన్నారు'. స్వీయనిర్మాణ దర్శకత్వంలో కుందుర్తి త్రివిక్రమ రావు తెరకెక్కించారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని ఓ గీతాన్ని ఇటీవల తెనాలిలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో విడుదల చేశారు. దర్శకనిర్మాత కుందుర్తి త్రివిక్రమరావు మాట్లాడుతూ 'అతి తక్కువ వ్యయంతో సింగిల్ షెడ్యూల్‌లో ఈ చిత్రాన్ని పూర్తి చేశాం. హత్య చేయబడ్డ ఇద్దరి వ్యక్తుల ఆత్మలు ఓ గ్రామంలోకి ప్రవేశించి ఏం చేశాయన్నదే చిత్ర కథాంశం' అన్నారు. సాయిహర్షిణి, యస్.వి.రమణ, కేవీ రమణ, పి.లలిత, పిల్లి విజయ్ కుమార్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: రాజుకేశన్న, సంగీతం: శ్రీవెంకట్, పాటలు, కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాత, దర్శకత్వం: కుందుర్తి త్రివిక్రమరావు.

## వడదెబ్బతో వివాహిత మృతి.



శంకరపట్నం/కరీంనగర్/మే 12 (అక్షరం న్యూస్)
శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన వివాహిత ఆదివారం వడదెబ్బతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కొత్తగట్టు గ్రామం కనుకుంట్ల రాధ మహిళ మధ్యాహ్నం అస్వస్థకు గురై కుప్పకూలింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందని నిర్ధారించారు.

## ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం' ఆడియన్స్‌ని ఆకట్టుకుందా?



హైదరాబాద్,మే12(అక్షరం న్యూస్)
సినిమాలో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ నటుడు మోహన్‌భగత్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఆరంభం'. కీడా కోలా ఫేమ్ రవీంద్ర విజయ్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కల్యాణ్ తదితరులు ఇందులో కీలకపాత్రలు పోషిస్తున్నారు. సినిమాలో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ నటుడు మోహన్‌భగత్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఆరంభం'. కీడా కోలా ఫేమ్ రవీంద్ర విజయ్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కల్యాణ్ తదితరులు ఇందులో కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇక ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వి.టి (%ూాఎష్ట్రఅంష్ట్రవని%) నిర్మిస్తుండగా, అజయ్ నాగ్ వి దర్శకత్వం వహించాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ చిత్రం. ఇక ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో చూద్దాం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కథ జైలు బ్యాక్‌డ్రాప్‌లో మొదలవుతుంది. కాలాఘటి జైలులో ఒక మర్డర్ కేసు మీదా రెండున్నరేళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు మిగిల్(మోహన్ భగత్). అయితే అతడికి కోర్ట్ మరణశిక్ష విధిస్తుంది. రేపు ఉదయం అతన్ని ఉరి తీస్తారు అనగా జైలు నుంచి మాయమవుతాడు మిగిల్. అతడు ఉన్న సెల్‌కి తాళాలు వేసినట్టే ఉంటాయి. ఎక్కడ గోడలు పగిలినట్లు కానీ.. తాళం పగిలినట్లు కానీ ఆనవాళ్లు కనిపించవు. ఇక అతడు ఎలా తప్పించుకున్నాడు అనేది తెలియక పోలీసులు తలలు పట్టుకుంటారు. ఈ క్రమంలోనే ఈ సస్పెన్స్‌ను చేధించడానికి డిటెక్టివ్ (రవీంద్రవిజయ్) రంగంలోకి దిగుతారు. అసలు మిగిల్ అంత భద్రత ఉన్న జైలు నుంచి ఎలా తప్పించుకున్నాడు? అతనికి ఎవరైనా సాయం చేశారా? నాలుగు గోడల మధ్య నుంచి ఎలా మాయమయ్యాడు? అనేది తెలియాలంటే తెరపై చూడాల్సిందే.
విశ్లేషణ : విందు భోజనం, ది గ్రేట్ ఇండియన్ సూసైడ్ లాంటి అవార్డ్ విన్నింగ్ చిత్రాలకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన అజయ్ నాగ్ వి ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమయ్యాడు. ఇక ఈ సినిమా కథను కూడా ఓ కన్నడ నవల ఆధారంగా తీసుకున్నాడు దర్శకుడు. ఈ సినిమాను మొత్తం కాకుండా కొన్ని అధ్యాయాలుగా సినిమాని తెరకెక్కించారు. ఫస్ట్ హాఫ్‌లోనే మొదటి అధ్యాయం 'ముగింపు' అంటూ ఆడియన్స్‌లో ఆసక్తి పెంచారు. ఇక సెకండ్ హాఫ్ లో వచ్చే ఓ ట్విస్ట్ మాత్రం ఆసక్తిగా అనిపిస్తుంది. అయితే కథ విషయంలో ప్రేక్షకులకు కన్ఫ్యూజన్ తప్పదు. ముఖ్యంగా స్లో నరేషన్ ఉంటుంది. అయితే సినిమాలో అమ్మ సెంటిమెంట్ మాత్రం మంచిగా వర్కౌట్ అయ్యింది. మిగిల్ సుబ్రమణ్యరావు కలిసి ఓ సైంటిఫిక్ ప్రాజెక్ట్ కోసం పని చేస్తుంటారు. అయితే ఆ ప్రాజెక్ట్ ఎంటి అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. నటీనటులు: %జ/ూ% కంచరపాలెం (%ఎ/శీ ఝఅ-ఎష్ఘుతీఝజూఝశ్రీవఎ%) సినిమాలో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ నటుడు మోహన్‌భగత్. ఈ సినిమాలో గడ్డం క్యారెక్టర్‌తో మెప్పించి చాలా రోజుల తర్వాత మళ్లీ ఆరంభం అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అయితే ఈ సినిమాలో మోహన్‌భగత్ నటన సినిమాకే హైలైట్‌గా చెప్పుకోవచ్చు. తన నటన, హావభావాలతో అదరగొట్టేశాడు. సుప్రిత సత్యనారాయణ్ ఫిమేల్ లీడ్ లో తన పాత్రలో ఒదిగిపోయింది. కీడాకోలా ఫేమ్ రవీంద్రవిజయ్ డిటెక్టివ్ పాత్రలో మెప్పించగా.. తల్లి పాత్రలో సురభి ప్రభావతి అదరగొట్టేసింది. సైంటిస్ట్ గా భూషణ్ చాలా బాగా నటించారు. లక్ష్మణ్ మీసాల, రవీంద్ర విజయ్.. మిగిలిన నటీనటులు వారి పాత్రల్లో మెప్పించారు. సాంకేతికంగా : ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ విజువల్స్ చాలా ప్లస్ అయ్యాయి. దేవ్‌దీప్ గాంధీ ప్రతి ఫ్రేమ్‌ను చాలా అందంగా చూపించారు. ఈ సినిమాలో బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ బాగుంది. పాటలు మాత్రం పర్వాలేదనిపించాయి. కథలో కొంచెం కన్ఫ్యూజన్ ఉన్న ప్రేక్షకులకు చూపించడంలో దర్శకుడు అజయ్ నాగ్ మాత్రం వంద శాతం సక్సెస్ అయ్యాడు అని చెప్పొచ్చు. మొత్తానికి 'ఆరంభం' మూవీ అందరూ చూడదగ్గ సినిమా అని చెప్పవచ్చు.

## చేజేతులా ఓడిన ఢిల్లీ..

### టాప్- 5లో ఆర్సీబీ



ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికర ంగా మారిన వేళ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (వరుసగా ఐదో విక్టరీ కొట్టింది. కీలకమైన రెండు పాయింట్ల కోసం జరిగిన పోరులో ఢిల్లీ క్యాపిటల్స్(%ణవశ్రీష్ట్రఱ ఝజూత్ఝశ్రీం%)ను ఢిల్లీ చిత్తుగా ఓడింది. తొలుత రజత్ పాటిదార్(52), విల్ జాక్స్(41) విధ్వంసంతో ఆర్సీబీ భారీ స్కోర్ చేయగా.. ఛేదనలో ఢిల్లీ ఆది నుంచి తడబడింది. బెంగళూరు బౌలర్లు, ఫీల్డర్ల జోరుతో వరుసగా వికెట్లు కోల్పోయి 140కే కుప్పకూలింది. కెప్టెన్ రిషభ్ పంత్ గైర్హాజరీలో పగ్గాలు అందుకున్న అక్షర్ పటేల్(57) అర్ధ శతకంతో చెలరేగినా ఢిల్లీని గెలిపించలేకపోయాడు. వరుసగా ఐదో విజయం నమోదు చేసిన డూప్లెసిస్ సేన 12 పాయింట్లు ఖాతాలో వేసుకొని ఐదో స్థానానికి ఎగబాకింది. చిన్నస్వామి స్టేడియంలో రజత్ పాటిదార్(52), విల్ జాక్స్(41) మెరుపులతో ఆర్సీబీ 186 రన్స్ కొట్టింది. అనంతరం ఛేజింగ్‌కు దిగిన ఢిల్లీ ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. తొలి ఓవర్లోనే ఇంప్యాక్ట్ ప్లేయర్ డేవిడ్ వార్నర్(1) ఔటయ్యాడు. అతడితో మొదలు వచ్చిన వాళ్లు వచ్చినట్టు డగౌట్‌కు క్యూ కట్టారు. యశ్ దయాల్ ఓవర్లో నాన్ స్ట్రయికర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(21) దురదృష్టం కొద్దీ రనౌట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు బంతికి అభిషేక్ పొరెల్(7) సులవైన క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత సిరాజ్ బౌలింగ్‌లో కుమార్ కుషగ్ర(2) ఎల్బీగా దొరికాడు. దాంతో, 30 పరుగులకే ఢిల్లీ 4 వికెట్లు కోల్పోయింది.

# సిఎం రేవంత్ ఆటవిడుపు

### సెంట్రల్ వర్సిటీలో ఫుట్ బాల్ ఆడిన రేవంత్

హైదరాబాద్,మే12((అక్షరం న్యూస్)

ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసిపోయింది. కొద్ది నెలలుగా ప్రచారంలో రోజుకు పలు ప్రాంతాలు తిరుగుతూ క్షణం తీరిక లేకుండా గడిపిన రాజకీయ నాయకులు కాస్త ఊరట పొందుతున్నారు. వీరిలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూవర్సిటీలో సరదాగా ఫుట్ బాల్ ఆడారు. ఆట మధ్యలో షూ పాడైపోతే షూ లేకుండనే సీఎం ఫుట్ బాల్ ఆడారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హెచ్‌సీయూ విద్యార్థులు తదితరులు సీఎంతో పాటు ఫుట్ బాల్ ఆడారు. ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కి సీఎం సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏం ఏ ఫహీం, టీ శాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి ఇతరులు కూడా హాజరయ్యారు.




## ఢిల్లీ ఎయిర్ పోర్టు, ఆసుపత్రులకు బాంబు బెదిరింపులు

హైదరాబాద్,మే12( (అక్షరం న్యూస్)

దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఢిల్లీలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో బాంబులున్నట్లు పోలీసులకు మెయిల్స్ వచ్చాయి. బురారీ ప్రభుత్వాసుపత్రిలో, మంగోల్‌పురిలోని సంజయ్ గాంధీ ఆస్పత్రిలో బాంబులు పెట్టినట్లు కొందరు ఆగంతకులు మెయిల్స్ ద్వారా హెచ్చరించారు. సమాచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్ వెంటనే విమానాశ్రయానికి చేరుకుని తనిఖీలు చేపట్టింది. దాంతో బాంబు బెదిరింపులు వచ్చిన ఆసుపత్రులకు కొన్ని బృందాలు చేరుకుని సోదాలు నిర్వహిస్తున్నాయి

## గాలివానతో పంటనష్టంపై సీఎం రేవంత్ ఆరా..

### తడిచిన ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు..!



హైదరాబాద్,మే12(((((అక్షరం న్యూస్)

ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల పరిధిలో గాలి వాన, పిడుగులు పడి సంభవించిన నష్టంపై ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల పరిధిలో గాలి వాన, పిడుగులు పడి సంభవించిన నష్టంపై ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తగిన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మెదక్ జిల్లాలో పెద్ద శంకరంపేట మండలంలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందిన ఘటనపై సీఎం విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన ఇద్దరి కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు.ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామంలో పిడుగుపాటుకు ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయని, వారికి తగిన వైద్య సాయం అందేలా చూడాలని ఆ జిల్లా అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిపోతే, రైతులు ఆందోళన చెందవద్దని సీఎం హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.

## రైలు ఢీకొని.. తల్లీ, కొడుకు మృతి

హైదరాబాద్ : మే12((((అక్షరం న్యూస్)

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మహిళ దుర్మరణం.. తల్లిని కాపాడబోయి కొడుకు కూడా మృతి చెందారు. ఈ సంఘటన నెల్లూరు జిల్లాలో చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా కావలిలో సైదాపురం మండలం చాగణం గ్రామానికి చెందిన బట్టా సుభాషినికి కావలిలో ఎన్నికల విధులకు వెళ్తుండగా, కావలిలో రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. ఆమెను కాపాడేందుకు ట్రాక్ పైకి వెళ్లిన ఆమె కొడుకు విజయ్‌ని కూడా రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# నాలుగో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

### ఆంధ్రప్రదేశ్‌లో 25, తెలంగాణ 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్



హైదరాబాద్,మే12(((అక్షరం న్యూస్)

సార్వత్రిక సమరంలో నాలుగోదశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ విడతలో 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 96 నియోజకవర్గాల్లో రేపు పోలింగ్ జరగనుంది. నక్సల్స్, ఏజెన్సీ ప్రాంతాల్లో పోలింగ్ నాలుగు గంటలకే ముగియనుండగా, మిగిలిన ప్రాంతాల్లో సాయంత్రం ఆరు గంటల వరకు జరగనుంది. ఇందుకోసం ఎన్నికలసంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఈ దశలో ప్రధాన రాజకీయ పక్షాలతో కలిపి మొత్తం 1,717మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పోలింగ్ ఏర్పాట్ల కోసం సిబ్బంది ఇప్పుడిప్పుడే మెటిరియల్ కలెక్షన్ కేంద్రాల నుంచి వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకుంటున్నారు.

ఏపీలో అసెంబ్లీకి ఆంధ్రప్రదేశ్‌లో 25, తెలంగాణ 17, ఉత్తర ప్రదేశ్ 13, మహారాష్ట్ర 11, మధ్యప్రదేశ్, పశ్చిమ బంగాల్‌లో 8చొప్పున, బీహార్ 5, ఒడిశా, ఝార?ండ్‌లో 4 చొప్పున, జమ్ముకశ్మీర్‌లో ఒక లోక్‌సభ నియోజకవర్గంలో పోలింగ్ జరగనుంది. ఈ విడతలోనే ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఒడిశాలో 147 అసెంబ్లీ నియోజకవర్గాలకు నాలుగువిడతల్లో ఓటింగ్ జరగనుంది. ఈనెల 13న జరిగే తొలివిడతలో 28స్థానాలకు, ఈనెల 20న జరిగే రెండో విడతలో 35, ఈనెల 25న 42, జూన్ 1న 42శాసనసభ స్థానాలకు ఓటింగ్ జరగనుంది.

నాలుగో విడతలో భాగంగా బీహార్‌లో దర్భంగా, ఉజియార్‌పూర్, సమస్తిపూర్, బెగుసరాయ్, ముంగేర్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. జమ్ముకశ్మీర్‌లో శ్రీనగర్, ఝార?ండ్‌లోని సింఘ్‌భూమ్, ఖురీంటి, లోహర్దగ, పాలాము స్థానాల్లో ఓటింగ్ నిర్వహించనున్నారు. మధ్యప్రదేశ్‌లో దేవాస్, ఉజ్జయిని, మందసౌర్, రత్లాం, ధార్, ఇందౌర్, ఖర్గోన్, ఖాండ్వా లోక్‌సభ స్థానాలకు ఓటింగ్ జరగనుంది.

మహారాష్ట్రలో..మహారాష్ట్రలో నందుర్బార్, జల్గావ్, రావెర్, జల్నా, ఔరంగాబాద్, మావల్, పుణె, షిరూర్, అహ్మద్‌నగర్, షిర్డీ, బీడ్‌లో కూడా పోలింగ్ జరగనుంది.

ఒడిశాలో నబరంగ్‌పుర్, బెర్హంపుర్, కోరాపుట్, కలహండిలో ఓటింగ్ నిర్వహించనున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లో షాజహాన్‌పుర్, ఖేరీ, ధౌరాహ్రా, సీతాపుర్, హర్దోయి, మిస్రిఖ్, ఉన్నావ్, ఫరూఖాబాద్, ఇటావా, కన్నౌజ్, కాన్పూర్, అక్బర్‌పూర్, బహ్రైచ్‌లో పోలింగ్ జరగనుంది.

పశ్చిమబంగాల్‌లో బహరంపుర్,

కృష్ణానగర్, రణఘాట్, బర్ధమాన్ పుర్బా, బుర్ద్వాన్-దుర్గాపుర్, అసన్సోల్, బోల్పూర్, బీర్భూమ్‌లో ఓటింగ్ నిర్వహించనున్నారు .

### ఎన్నికల బరిలో ప్రముఖులు

%నాలుగో విడత జరగనున్న 96 లోక్‌సభ నియోజకవర్గాల పోలింగ్‌లో పలువురు ప్రముఖులు బరిలో నిలిచారు. నాలుగోదశలో కేంద్రమంత్రులు గిరిరాజ్‌సింగ్, అర్జున్ ముండా, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధీర్‌రంజన్ చౌధరీ, తృణమూల్ నేత మహువా మొయిత్రా సహా పలువురు ప్రముఖులు బరిలో ఉన్నారు.

బిహార్‌లో అత్యంత కీలక నియోజకవర్గాల్లో ఒకటైన బెగుసరాయ్ నుంచి కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అదేస్థానం నుంచి భాజపా తరఫున మళ్లీ బరిలో నిలిచారు. బెగుసరాయ్‌ని బిహార్ మినీ మాస్కోగా పిలుస్తారు. ఇక్కడ భూమిహార్ వర్గీయుల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. గిరిరాజ్‌సింగ్‌సహా ఇప్పటివరకు అక్కడ నుంచి గెలిచిన ఎంపీల్లో అత్యధికులు ఆవర్గంవారే. 2019 ఎన్నికల్లో%ా%సీపీఐ అభ్యర్థి కన్నయ్య కుమార్‌పై గిరిరాజ్ 4.2లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. 86శాతం హిందూ జనాభా కలిగిన బెగుసరాయ్%ా%ఎన్డీయేకు కంచుకోటగా ఉంది. అందుకే గిరిరాజ్ సింగ్ ఈసారి కూడా విజయంపై ధీమాతో ఉన్నారు

### విపక్షనేత అధీర్ రంజన్ కు అగ్నిపరీక్ష..

పశ్చిమ బంగాల్‌లో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్‌లు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ముర్షిదాబాద్ జిల్లాలోని బహరంపుర్ లోక్‌సభ స్థానం అందరిదృష్టిని ఆకర్షిస్తోంది. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధీర్ రంజన్ చౌధరి 1999 నుంచి బహరంపుర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారి అధీర్ రంజన్‌కు పోటీగా మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్‌ను టీఎంసీ బరిలోకి దింపింది. గుజరాత్‌కు చెందిన యూసఫ్ పఠాన్ అన్ని రకాల క్రికెట్ ఫార్మాట్ల నుంచి 2021లోనే రిటైరయ్యారు. బహరంపుర్ లో ఐదు సార్లు ఎంపీగా నెగ్గిన అధీర్%ా%ఈసారి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నా రు. నిరుద్యోగం, కార్మికుల వలసలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. బీజేపీ నుంచి నిర్మల్ చంద్ర సాహ పోటీ చేస్తున్నారు. ప్రముఖ వైద్యుడిగా ఆయనకు పేరుంది.

### లసన్సోల్ లో బాలీవుడ్ నటుడు శత్రుఘ్న సిన్హా..

బాలీవుడ్‌లో బిహారీబాబుగా గుర్తింపు పొందిన కేంద్ర మాజీమంత్రి శత్రుఘ్న సిన్హా%ా% పశ్చిమ బంగాల్‌లోని అసన్సోల్ నుంచి టీఎంసీ తరఫున రెండోసారి బరిలో నిలిచారు. ఇక్కడ దాదాపు 50శాతం మంది బెంగాలీయేతరులే ఉన్నారు. అందులో అత్యధికులు బిహారీలు కావటం శత్రుఘ్నసిన్హాకు కలిసి వచ్చే అంశంగా మారింది. అందుకే 2022 ఉపఎన్నికల వేళ టీఎంసీ వ్యూహాత్మకంగా ఆయనకు టికెట్ ఇచ్చింది. అప్పుడు విజయం సాధించిన సిన్హా%ా%మళ్లీ బరిలో దిగారు. ఆయన్ను బయటి వ్యక్తిగా ప్రచారం చేస్తున్న బీజేపీ%ా%స్థానికంగా సర్దార్‌జీగా సుపరిచితుడైన కేంద్ర మాజీమంత్రి సురేంద్రజీత్‌సింగ్ అహ్లువాలియాకు టికెట్ ఇచ్చింది. స్థానికుడికి, స్థానికేతరుడికి మధ్య పోరుగా ఈ ఎన్నిక మారింది. ఇక్కడ సీపీఎం కూడా పోటీ చేస్తున్నప్పటికీ%ా%ప్రధానంగా సిన్హా, సర్దార్‌జీ మధ్యే నువ్వా-నేనా అన్నట్లు పరిస్థితి తయారైంది. తాగునీటి కొరత, నిరుద్యోగం అంశాలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి.

### కన్నోజ్ బరిలో అఖిలేష్ యాదవ్

సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ ప్రస్తుతం కన్నౌజ్ నుంచి బరిలో నిలిచారు. తొలుత ఆర్జెడీ అధ్యక్షుడు లాలుప్రసాద్ యాదవ్ అల్లుడు తేజ్‌ప్రతాప్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించిన ఎస్పీ%ా%తర్వాత మనసు మార్చుకుని అఖిలేశ్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. 2000, 2004, 2009 ఎన్నికల్లో కన్నౌజ్ నుంచి అఖిలేష్ ఎంపీగా గెలుపొందారు. 2012లో సీఎం పగ్గాలు చేపట్టాక ఆయన రాజీనామా చేశారు. అప్పుడు జరిగిన ఉపఎన్నికలో ఆయన సతీమణి డింపుల్ యాదవ్ ఏకగ్రీవంగా గెలుపొందారు. 2014లోనూ రెండోసారి గెలిచిన ఆమె%ా% 2019 ఎన్నికల్లో భాజపా అభ్యర్థి సుబ్రత్ పాఠక్ చేతిలో ఓడిపోయారు. డింపుల్ ఈసారి మైన్‌పురి నుంచి బరిలో నిలిచారు. మరోసారి సిటింగ్ ఎంపీ సుబ్రత్ పాఠక్‌కు బీజేపీ టికెట్ కేటాయించింది. అయిదేళ్లక్రితం తన సతీమణి డింపుల్‌ను ఓడించిన సుబ్రత్‌పై బదులు తీర్చుకోవాలని అఖిలేశ్ బరిలో నిలిచారు.

# అట్టుడుకుతున్న పీవోకే

- ఓ పోలీసు అధికారి మృతి, 100 మందికి పైగా గాయాలు
- అధిక పన్నులు, విద్యుత్తు కొరతపై స్థానికుల ఆందోళనలు
- భారత్‌లో కలపాలని పోస్టర్లు
- స్వాతంత్ర్యం కావాలని నినాదాలు

శ్రీనగర్/న్యూఢిల్లీ, మే 12: (((అక్షరం న్యూస్)

ద్రవ్యోల్బణం, అధిక పన్నులు, విద్యుత్తు కొరతపై పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో జమ్ముకశ్మీర్ సంయుక్త అవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. పీవోకే మొత్తం హింసతో దద్దరిల్లిపోతున్నది. పీవోకేపై పెత్తనం చేస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ద్రవ్యోల్బణం, అధిక పన్నులు, విద్యుత్తు కొరతపై పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో జమ్ముకశ్మీర్ సంయుక్త అవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. పీవోకే మొత్తం హింసతో దద్దరిల్లిపోతున్నది. పీవోకేపై పెత్తనం చేస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పట్ల వివక్షాపూరిత వైఖరికి నిరసిస్తూ తిరుగుబాటు ఉద్యమం చేస్తున్నారు. ఆందోళనకారులు పాకిస్థాన్ నుంచి 'ఆజాదీ(స్వాతంత్ర్యం)' కావాలంటూ నినాదాలు చేస్తున్నారు. కొన్ని చోట్ల పీవోకేను భారత్‌లో కలుపాలని కోరుతూ పోస్టర్లు వెలవడం ప్రాధాన్యం సంతరించుకొన్నది. పీవోకేలో తాజా పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ ఆలీ జర్దారీ సోమవారం అధ్యక్ష నివాసంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

### పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ

భద్రతా దళాలు, ఆందోళనకారులకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఒక పోలీసు అధికారి మరణించగా, 100 మందికి గాయాలయ్యాయని మీడియా నివేదికలు ఆదివారం వెల్లడించాయి. ముజఫరాబాద్, రావాలకోట్ ఇతర చోట్ల పోలీసులతో ఆందోళనకారులు ఘర్షణ పడిన ఘటనలు చోటుచేసుకొన్నాయి. దద్యాల్‌లో ఆందోళనకారులపైకి పోలీసులు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. పీవోకేలోని భింబేర్, బాగ్, మీర్‌పూర్ సహా పలు ప్రాంతాల్లో మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ సేవలను ఆదివారం నిలిపివేశారు.

### విద్యుత్తు బిల్లులపై పన్నుల భారం

ఈ ఏడాది ఫిబ్రవరిలో కుదిరిన ఒప్పందాన్ని పాటించకపోవడంపై అవామీ యాక్షన్ కమిటీ ఇటీవల ఆందోళనలకు పిలుపునిచ్చింది. విద్యుత్తు బిల్లులపై అన్యాయమైన పన్నులకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టిన అవామీ కమిటీ.. గత ఏడాది ఆగస్టులో కూడా బంద్ చేపట్టింది. పీవోకేలోని ప్రతి ఒక్కరూ బయటకు రావాలని, తమ హక్కుల కోసం గొంతెత్తాలని అవామీ యాక్షన్ కమిటీ సభ్యుడు సౌకత్ నవాజ్ మీర్ పిలుపునిచ్చారు. అదేవిధంగా గోధుమ పిండిని రాయితీపై పంపిణీ చేయాలన్నారు.




## విధుల్లో చేరిన ఎయిరిండియా సిబ్బంది..

హైదరాబాద్,మే12( అక్షరం న్యూస్)


)ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలో అంతా సర్దుకుంటోంది. ఉద్యోగులంతా తమ విధుల్లో చేరుతున్నారు. దీంతో తమ విమాన సేవలను క్రమంగా పునరుద్ధరిస్తోంది. రద్దయిన విమానాల సంఖ్య ఆదివారం నాటికి 20కి తగ్గింది. అనారోగ్య సెలవులపై వెళ్లి.. తమ నిరసన వ్యక్తం చేసిన క్యాబిన్ సిబ్బంది మొత్తం విధుల్లో చేరినట్లు కంపెనీ అధికారి ఒకరు వెల్లడించారు.మంగళవారం నాటికి పూర్తిస్థాయిలో విమానాలు నడుస్తాయని తెలిపారు. కంపెనీలో నిర్వహణ లోపాలు, కొంత మంది సిబ్బందిపై వివక్ష వంటి ఆరోపణలతో క్యాబిన్ సిబ్బందిలో దాదాపు 300మంది సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో గతవారంలో చాలా విమాన సర్వీసులు రద్దయ్యాయి.వెంటనే అప్రమత్తమైన సంస్థ దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. ఓవైపు వారితో సంప్రదింపులు జరుపుతూనే.. మరోవైపు వెంటనే విధుల్లో చేరకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. సెలవుపై వెళ్లిన సిబ్బంది మే 11 నాటికి పూర్తిగా విధుల్లో చేరారని ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ వెల్లడించింది.

## చంద్రబాబు సీఎం కావాలని నాలుక కోసుకున్న వ్యక్తి

హైదరాబాద్ : మే12అక్షరం న్యూస్)

ఆంధ్రప్రదేశ్ లో మరికొన్ని గంటల్లో ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరనున్న తరుణంలో తన అభిమాన నేత చంద్రబాబు. ఏపీ సీఎం కావాలని ఆకాంక్షాస్తూ ఓ వ్యక్తి నాలుక కోసుకున్నాడు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ శ్రీనగర్ కాలనీలో ఈ ఘటన కలకలం రేపింది. చంద్రబాబుకు వీరాభిమాని అయిన పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన చెవల మహేశ్.. గతంలో రెండు సార్లు ఇలాగే నాలుక కోసుకున్నానని ఓ లేఖ సైతం రాసినట్లు గుర్తించారు. “ఏపీ ప్రజలారా నాపేరు చెవల మహేష్. మాది పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం మండలం గూటల గ్రామం. నేను గతంలో అంటే 2004 -2009 సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం కావాలని, 2019లో వైఎస్ జగన్ సీఎం కావాలని నాలుక కోసుకుని, ఇదే వెంకటేశ్వర స్వామి గుడిలో నా మొక్కులు తీర్చుకున్నాను. అంటూ రాసిన లేఖ వైరల్ అవుతోంది

## ఢిల్లీ మెట్రో పిల్లర్లపై ప్రొ-ఖలిస్థానీ నినాదాలు..







హైదరాబాద్ : మే12అక్షరం న్యూస్)

దేశ రాజధాని ఢిల్లీలోని మెట్రో స్టేషన్ గోడలపై ఖలిస్థాన్ అనుకూల నినాదాలు కనిపించాయి. న్యూఢిల్లీలోని కరోల్ బాగ్, ఝండేవాలన్ మెట్రో స్టేషన్లలో గుర్తు తెలియని వ్యక్తులు ఈ నినాదాలు రాశారు.మెట్రో స్టేషన్ల పిల్లర్లపై ఖలిస్తాన్ ఉగ్రవాద సంస్థకు అనుకూలంగా, ప్రధాని వ్యతిరేకంగా నినాదాలు రాశారు. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నినాదాలను తొలగించిన ఢిల్లీ పోలీసులు తదుపరి విచారణ చేపడుతున్నారు. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి నిందితులను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు.

## బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక

హైదరాబాద్,మే12అక్షరం న్యూస్



తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు. సూర్య హీరోగా తెరకెక్కనున్న ఓ సినిమాలో జ్యోతిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'బెంగుళూరు డేస్' ఫేమ్ అంజలి మేనన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జ్యోతిక దీనిగురించి మాట్లాడుతూ సరైన స్క్రిప్ట్ కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. మంచి కథ ఉంటే సూర్యతో కచ్చితంగా కలిసి నటిస్తానని స్పష్టంచేశారు.

# దేశంలో పెరిగిన చైనా ఫోన్ల అమ్మకాలు

హైదరాబాద్ : మే12(అక్షరం న్యూస్)



చైనాకు చెందిన స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు దేశంలో భారీగా పెరిగాయి. 2020లో అమ్మకాల్లో టాప్‌కు చేరిన ఈ ఫోన్లు తరువాత కాలంలో తగ్గాయి. తాజాగా మళ్లి అదే స్థాయిలో అమ్మకాలు పుంజుకున్నాయి. చైనా కంపెనీల అదాయాలు మాత్రం తగ్గాయి. ఇందుకు ప్రధానంగా ప్రీమియం సిగ్మెంట్‌లో కస్టమర్లు ఎక్కువగా ఐఫోన్, శాంసంగ్ హైఎండ్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారు. మార్చి త్రైమాసికంలో చైనాకు చెందిన షావోమీ, వివో, ఒప్పో, రియల్ మీ, ట్రాన్సిషన్, మోటరోలా అన్నింటి మార్కెట్ వాటా 75 శాతం పెరిగింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో అమ్మకాలు 61 శాతానికి పడిపోయాయి. ఈ వివరాలను కౌంటర్ పాయింట్ రిసెర్చ్ వెల్లడించింది. 2023లో కొన్ని త్రైమాసికాల్లో వివిధ కారణాలతో షావోమీ, వివో కంపెనీల స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు తగ్గాయి. తాజాగా 2024 నుంచి తిరిగి ఈ ఫోన్ల అమ్మకాలు భారీగా పుంజుకున్నాయి. చైనాకు చెందిన చిన్న బ్రాండ్స్‌గా ఉన్న మోటరోలా, ట్రాన్సిషన్ వంటి కంపెనీలు కూడా అమ్మకాలు పెంచుకున్నాయి.చైనా కంపెనీల అమ్మకాల పరంగా చూస్తే 2020లో 77 శాతం, 2023లో 61 శాతం, 2024లో 75 శాతం మార్కెట్ వాటా కలిగి ఉన్నాయి. రెవెన్యూ పరంగా 2020లో 70 శాతం, 2023లో 50 శాతం, 2024 ఈ త్రైమాసికంలో 48 శాతం రెవెన్యూ వాటా కలిగి ఉన్నాయి.

చైనా, భారత్ మధ్య ఏర్పడిన రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతలు చైనా మొబైల్ కంపెనీల అమ్మకాలపై కొద్దిగా ప్రభావం చూపించాయి. ఈ కంపెనీలకు చెందిన మొబైల్స్‌లో 7 వేల నుంచి 25 వేల లోపు ధర ఉన్న వాటి అమ్మకాలు భారీగా పెటరిగాయి. 25 వేల నుంచి 50 వేల ధరలో ఉన్న ఫోన్ల అమ్మకాలు ఈ త్రైమాసికంలో 18 శాతం పెరిగాయి. షావోమీ ఫోన్ల షిప్‌మెంట్ 28 శాతం పెరిగాయి. మోటరోలా అమ్మకాలు 58 శాతం పెరిగాయి. యాపిల్, శాంసంగ్ స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు ఎక్కువగా ప్రీమియం సిగ్మెంట్‌లో నమోదయ్యాయి.

# ఎన్నికలకు రంగం సిద్ధం

- సొంతూళ్లకు తరలివెళ్లిన నగర ప్రజలు
- దారిబత్తెం ఇచ్చి తీసుకు వెళుతున్న నేతలు




హైదరాబాద్,మే12((అక్షరం న్యూస్)

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు సిటీ నుంచి సొంతూళ్ల బాట పట్టారు. నగరంలో కూలీనాలీ చేసుకునే వారు ఇప్పటికీ సొంతూళ్లలోనే ఓటును కలిగి ఉన్నారు,. వీరంతా ఆయా పార్టీల పిలుపుతో సొంతూళ్లకు బయలుదేరారు. వివిధ జిల్లాలకు వెళ్లేవారు ఒకరోజు ముందుగానే బయలుదేరారు. పోలింగ్ సందర్భంగా వరుసగా రెండు రోజులు సెలవులు కలుపుకుని సోమవారం ప్రభుత్వం సెలవులు ఇచ్చింది. దీంతో శనివారం సాయంత్రం నుంచే కుటుంబాలతో వెళు_ండగా బస్టాండ్లలో రద్దీ కనిపించింది. ఆదివారం కూడా పెద్ద ఎత్తున బస్టాండ్ల వద్ద, రైల్వే స్టేషన్ల వద్ద రద్దీ కనిపించింది.రెండు మూడు రోజులుగా అడ్డాలపై కూలీలు కూడా పెద్దగా కనిపించడంలేదు. వలస ఓటర్లను సొంతూళ్లకు రావాలని ఇప్పటికే అన్ని పార్టీల అభ్యర్థులు కోరారు. కొద్దిరోజులుగా అభ్యర్థులు కూడా సిటీకి వచ్చి తమ సెగ్మెంట్లలోని ఓటర్లతోనూ ఆత్మీయ సమ్మేళనాలు సైతం నిర్వహించారు. తప్పకుండా వచ్చి ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన వారు నివసిస్తుంటారు. నల్గొండ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు చెందినవారు ఎక్కువగా ఎల్‌బీనగర్, సాగర్ రింగ్ రోడ్, బీఎన్‌రెడ్డి నగర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లో ఉంటారు. ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన వారు మెహిదీపట్నం వైపు, వరంగల్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల వారు ఎల్ బీనగర్, ఉప్పల్ వైపు, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన వారు లింగంపల్లి, బాలానగర్, బోయిన్ పల్లి, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో నివసిస్తుంటారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ఈసారి వలస ఓటర్లపై దృష్టి సారించారు. ఫోన్లు చేసి ఎప్పుడొస్తున్నారని ఆయా పార్టీల లోకల్ లీడర్లు అడుగుతున్నారు. ఓటర్ల జాబితాల్లోని వివరాలు తెలుసుకుని వారికి ఫోన్లు చేసి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. పోలింగ్ రోజు వచ్చేందుకు అవసరమైన ప్రయాణ ఏర్పాట్లు చేస్తామని భరోసా ఇస్తున్నారు. ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ఓటర్లను తరలించే పనిలో ఉన్నారు. వీరికోసం ప్రత్యేకంగా వాహనాలు పెట్టారు. ఓటేయడానికి వస్తే అయ్యే ఖర్చులు చెల్లించేందుకు సిద్దంగా ఉన్నారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : డీజీపీ రవి గుప్తా

హైదరాబాద్ : మే12( (అక్షరం న్యూస్)

తెలంగాణలో ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు(%ఖుతీశ్రీఖుఎవత్ వశ్రీవష్ఱశీఅం%) అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినిగించుకోవాలి డీజీపీ రవి గుప్తా(%ఱ+ూ ఖుజఱ +బజ్ఖు%) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు 73,414 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

500 తెలంగాణ స్పెషల్ ఫోర్స్ విభాగాలు సహా.. 164 సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌తో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వివరాలను వెల్లడించారు. అలాగే 7వేల మంది ఇతర రాష్ట్రాల హోంగార్డులతో బందోబస్తు నిర్వహి స్తున్నా మని, 89 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులు, 173 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రూ.186కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, తనిఖీలకు సంబంధించి 8,863 కేసులు నమోదు చేశామన్నారు.మావోయిస్టు(%మీఖశీఱర్ం%) ప్రభావిత ప్రాంతంలో కేంద్ర బలాలతో భద్రత ఏర్పాటు చేసాం. సోషల్ మీడియాలో(%ూశీషఱశ్రీ ఎవఠఱఖ%) అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా కోసం ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు చేశాం. రాష్ట్ర సరిహద్దుల్లో పారామెలిటీ బలగాలతో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**- పోలింగ్ సిబ్బందితో కలిసి రాత్రి భోజనం చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -12 అక్షరం న్యూస్:** ఆదివారం రాత్రి పెద్దపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల సంఖ్య 40, 41లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేశామని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఉదయమే నిర్దేశిత సమయంలోగా మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా, త్వరగా ఓటు వేసి వెళ్ళే విధంగా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్ళు, ర్యాంపులు ఏర్పాటు చేశామని వాటిని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అిఅనంతరం పోలింగ్ సిబ్బంది కోసం కలెక్టర్ తన ఇంటి నుండి స్వయంగా తయారు చేయించి తీసుకొచ్చిన భోజనాన్ని పోలింగ్ సిబ్బందికి వడ్డించి వారితో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా వారితో ముచ్చటించి, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని, చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు.అిఈ తనిఖీలో మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా కలెక్టర్ వెంట బూత్ స్థాయి అధికారులు బి.వనజ, ఏ. పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక...



**ఖమ్మం/ వైరా మే 12 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆదివారం వైరాలో జరిగిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సమావేశంలో అధ్యక్షులుగా చింతల వసంతరావు (సాక్షి టీవీ) , ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లి లక్ష్మణాచారి (స్వతంత్ర టీవీ) , ఉపాధ్యక్షులుగా యస్ కె రఫీ (హెచ్ఎంటీవీ) , సహాయ కార్యదర్శులుగా మఠం దినేష్ (బిగ్ టీవీ) , గొడ్ల ప్రశాంత్ (6టీవీ) , గౌరవ సలహాదారునిగా మామిళ్ళపల్లి విజయ్ (టీవీ5) ,కోశాధికారిగా రేచర్ల నాగరాజు (%ూచీచీ% టీవీ) , కార్యవర్గ సభ్యులుగా భూక్య శ్రీనివాసరావు, సురేష్ కుమార్(%ఎ%6), సాదం సాయి లిఖిత్ (10టీవీ), ధర్మపురి రవితేజ, ఆత్మకూరి శేషగిరిరావు ( రాజ్ న్యూస్), నోముల తిరుమలరావు (జర్నలిస్టు టీవీ), నెమలికొండ గోవిందా చారి (ప్రైమ్9), గొల్లమందల బాబు (భారత్ టుడే), మాచర్ల యోగానంద్ (స్నేహ టీవీ), పమ్మి రాజు (పబ్లిక్ టీవీ), సత్తెనపల్లి నరసింహారావు (పి టి వి) తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలకు ఉచిత వైద్య "సేవలు"

**-ఓటు హక్కు విలువ తెలియజేస్తు విన్నూత కార్యక్రమం చేపట్టిన వేములవాడ ఓ డాక్టర్**
**-వేలిపై సిరా ముద్ర చూపించాలి**
**-మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 12 (అక్షరం న్యూస్):** ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తానంటూ ఓటు హక్కు విలువ తెలియజేస్తూ విన్నూత కార్యక్రమం చేపట్టిన వేములవాడ లో ఓ ప్రైవేట్ డాక్టర్.. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం కోరుట్ల బస్టాండ్ మల్లారం రోడ్డు కు చెందిన మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ ఎంబీబీఎస్ యం.డి జనరల్ మెడిసిన్ జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఈనెల 13 నుండి 20 తేదీ వరకు ఉచిత వైద్య సేవలు అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరముల పైబడిన యువతి, యువకులు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఉచిత వైద్య సేవలు అందజేస్తామని వేలిపై సిరా ముద్ర చూపించాలని అన్నారు. ఈ విన్నుత కార్యక్రమానికి యావత్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆది వరహాస్వామి పుణ్యక్షేత్రంలో మాతృ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి/ కమాన్పూర్/ మే12/ అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని ఆది వరహాస్వామి పుణ్యక్షేత్రంలో ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతృమూర్తులను శాలువాలతో సన్మానించడం జరిగింది. అభయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కవిత అనంత రాములు మాట్లాడుతూ ఆలయంలో అమ్మలకు సన్మానం జరపడం ఇదే మొదటిసారి అని అన్నారు. పుణ్యక్షేత్రంలో మాకు శాలువాలతో సన్మానం జరుపుకోవడం సంతోషంగా ఉందని మాతృమూర్తులు వారి సంతోషం వ్యక్తం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు హర్షవర్ధన్ చారి, రామానుజ చారి, మాజీ డైరెక్టర్ చారి, కొలిపాక లక్ష్మీ, దండే కనుకరత్నం, క్లర్కు సంతోష్, సమాల నరసింగం, బూడిద బాబు యాదవ్ పాల్గొన్నారు.

# పోలింగ్ పటిష్టమైన బందోబస్తు..

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు: రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**



**జ్యోతి నగర్ మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం కమీషనరేట్ పరిధిలోని రెండు జిల్లాలో రేపు జరుగనున్న పోలింగ్ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఉన్న 6 డిస్ట్రిబ్యూవెన్ సెంటర్ల నుంచి సెక్టార్ అధికారులు, పోలీస్ రూట్ ముబైల్ అధికారులు, ఆర్మడ్ అధికారులతో ఆదివారం పోలింగ్ అధికారులను పోలింగ్ పరికరాలను పోలింగ్ లొకేషన్లకు పటిష్టమైన భద్రతతో తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం జెఎన్టియు ఇంజనిరింగ్ మంథని, పన్నూర్, రామగిరి మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల నియోజక వర్గం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంచిర్యాల, బెల్లంపల్లి నియోజక వర్గం, జడ్పిఎస్ఎస్ బజార్ ఏరియా బెల్లంపల్లి లోని పోలింగ్ పరికరాలు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి ) సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సిబ్బందికి పోలింగ్ బందోబస్త్, భద్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగకు పటిష్టమైన భద్రత బందోబసు ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా 832 సివిల్ ఫోర్స్, 384- వింగ్స్ ఫోర్స్, 300-హెూమ్ గార్డ్స్,300- శిక్షణ కానిస్టేబుల్స్,700- చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన హెూం గార్డ్స్,91-%ాజజూభూజ%, 64- స్పెషల్ పార్టీ సిబ్బంది, 12-%జుజ% వరంగల్,90- %చీజజ% క్యాడేట్స్, 443- ఐదు కంపెనీల కేంద్ర బలగాలు మొత్తం...3300 మందినీ పోలింగ్ బందోబస్త్ కు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచానీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,రామగుండం కమిషరేట్ పరిధిలో 48గంటల పాటు సైలెన్స్ పీరియడ్లో అన్ని బాడ్జీలు, ఫంక్షన్ హల్స్, గెస్ట్ హౌస్ లను చెక్ చేసి ఇక్కడ ఓటు హక్కు లేకుండా బయట నుంచి వచ్చిన వ్యక్తులను బయటకు పంపడం జరుగుతుందని, ఆకస్మికంగా వాహనాల తనిఖీల నిర్వహణ, ఓటర్లను ప్రభావితం చేసే ప్రజలను ప్రలోభాలకు గురి చేసే డబ్బులు, వస్తువులు వంచకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఇడుగుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు 144 చేయడం జరిగిందని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ లోకేషన్లలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, సరిహద్దు రాష్ట్రాల ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్ ఏర్పాటు చేసి నిరంతర నిమా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నియమ నిబంధనలు ఉల్లంఘించి, ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించిన, అల్లర్లకు, గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ గారు హెచ్చరించారు.





## పోలింగ్ కేంద్రాల వద్ద
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- ఎన్టిపిసి జెడ్పిహెచ్ఎస్‌లో రామగుండం నియోజకవర్గ పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ**
**- భారీ బందోబస్తుతో పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు**
**- జిల్లా కలెక్టర్ ముజ్ మిల్ ఖాన్**





**జ్యోతి నగర్ మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామగుండం నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి పోలింగ్ సిబ్బంది ఆదివారం తమ సామాగ్రిని తీసుకొని పోలింగ్ బూతులకు తరలి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీరు టెంట్ సౌకర్యం తోపాటు భారీ పోలీస్ బందోబస్తుతో ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ముజ్ మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం ఉదయం రామగుండం నియోజకవర్గం సెగ్మెంట్ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ నీ పరిశీలించారు. ఎన్ టి పి సి టెంపరరీ టౌన్షిప్ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ మైదానం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సిబ్బందితో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను సదర్ పోలింగ్ కేంద్రాలకు అప్పగించాలని అన్నారు, రిజర్వు ఈవీఎం. యంత్రాలు రిజర్వ్ పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉంచాలని అన్నారు సెక్టార్ అధికారులు పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు, సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని అన్నారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఓటు హక్కు వినియోగించు కోవడానికి వచ్చే ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు క్యూ లైన్ లో ఎండ వేడి లేకుండా టెంట్లు ఇతర పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని అన్నారు, వృద్ధుల, వికలాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేశామని, అదేవిధంగా కూలర్లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా రామగుండం ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు పోలీసుల సహాయకారంతో కట్టుదిట్టమైన ఏర్పాటు చేసి 26 రూట్లలో ఎన్నికల సామాగ్రి సిబ్బందిని తరలించామని అన్నారు, నియోజకవర్గ పరిధిలో 2,19 723 ఓటర్లు కలిగి ఉండగా 1,09826 మంది పురుష ఓటర్లు 1,09870 మంది మహిళా ఓట్లు27 మంది ట్రాంజెండర్ ఓటర్లు కలిగి ఉన్నారని అన్నారు ఇందులో యువ ఓటర్లు5412 మంది ఉన్నారని అన్నారు వీరంతా సోమవారం రోజు జరిగే ఓటింగ్లో పాల్గొనాలని కోరారు పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓ లను అందుబాటులో ఉంచామని వీటితో పాటు మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేశామని అన్నారు



# నేడు జిల్లాలో పోలింగ్‌కు అంతా... రెడీ

- పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ దృశ్యా జిల్లాలో 144 సెక్షన్ అమలు
- జిల్లాలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్న 9,88,238 మంది ప్రజలు
- నేడు పోలింగ్ సందర్భంగా ఈవిఎం,వివి ప్యాట్‌లు సిద్ధం చేసిన అధికారులు
- జిల్లాలో ఐదు 169 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు
- జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్





**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /మే.11/ అక్షరం న్యూస్** : నేడు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు రెడీ .భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సుమారు 1163 పోలింగ్ కేంద్రాలకు గాను, సుమారు ఐదు వేల సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. కాగా పోలింగ్ రోజైన సోమవారం మే.13 ను సెలవుదినంగా ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో 25-04-2024 వరకు మొత్తం ఓటర్లు 9,88,238 కి గాను పురుషులు 4,79,626, మహిళా ఓటర్ లు 5,08,550, ట్రాన్స్ జెండర్లు 62 మంది, ఎన్నారై ఓటర్లు 54 మంది మరియు సర్వీస్ ఓటర్లు 748 మంది ఉన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇంకేందిరాల వద్ద 100శాతం సీసీ కెమెరాలు మరియు వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా ఎన్నికల సరళని పరిశీలన చేయటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. జిల్లాలో సమస్య ఆత్మక పోలింగ్ స్టేషన్లను మొత్తం 169 ప్రదేశాలలో 207 పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ మరియు పటిష్టమైన బందోబస్తు ద్వారా నిరంతర కలెక్టర్ పర్యవేక్షణ చేయనున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ? ఓటు హక్కు భారం కాదు.. బాధ్యత జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లాలో జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు భారం కాదు, బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని , సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకునే అకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. జిల్లాలో 100శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఫ్యాన్‌లు తదితర సౌకర్యాలు అన్ని కల్పించామని తెలిపారు. జిల్లాలో నేడు ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ ...సాగుతుందని తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు.

- జిల్లా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలి ఎస్పీ: రోహిత్ రాజు
- 2,500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

నేడు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 2,500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ, సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్లదూరంలో ఎవరూ ఉండరాదని,ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కావున ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## భువనగ్గిరి కాంగ్రెస్‌కు కంచుకోట

**- పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ గెలుపు ఖాయం**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 12:** కాంగ్రెస్ పార్టీకి భువనగిరి కంచికోటని, పార్టీ అభ్యర్థి చా మల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఇంచార్జ్ మహమ్మద్ జమాల్ షరీఫ్ అన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ కాంగ్రెస్ కంచు కోట అని గుర్తు చేసారు, బోనగిరి పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓటు వేసి గెలిపించాలని, మైనారిటీలను కోరారు,ఈ ఎన్నికలలో తమ ఓటును ఎట్టిపరిస్థితులలో కాంగ్రెస్ కు కాకుండా ఇతర పార్టీలకు వేయవద్దని ఆయన కోరారు, కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడబోతుందని ఇక్కడబి ఆర్ ఎస్ కు, ఇతరులకు ఓటు వేస్తే ఓటు వృధా అవుతుందే తప్పా ఎలాంటి ప్రయోజనం లేదని తెలిపారు, తెలంగాణ లో ముస్లిములకు 4% రిజర్వేషన్ ఇచ్చిందని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేసారు తద్వారా మన పిల్లలు ఇవ్వాళ ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటున్నారని చెప్పారు, కానీ బీజేపీ మాత్రం తాము మళ్ళీ అధికారం లో రాగానే ముస్లిముల రిజర్వేషన్ రద్దు చేస్తామని బహిరంగంగానే అమిత్ షా అంటున్నారని ఆరోపించారు, ఇండియా లో రాజ్యాంగం మరియు రిజర్వేషన్ ఉండాలంటే కాంగ్రెస్ కు ఓటు వేసి అధిక మెజారిటీ తో అభ్యర్థులను గెలిపించుకొని పార్లమెంట్ కు పంపే భాద్యత ముస్లిం మైనారిటీ,బీసీ,ఎస్టీ, ఎస్సీ మరియు బడుగు బలహీన వర్గాలదే అని కోరారు.

## ప్రశ్నించే హక్కు కావాలంటే ఓటు వేయాలి

**- డాక్టర్ అనితా రెడ్డి**



**హన్మకొండ జిల్లా /బాల సముద్రం /అక్షరం న్యూస్ :** ప్రశ్నించే హక్కు కావాలంటే ఓటు వేయాలి, ఓటు వేయని వారికి ఏది అడిగే హక్కు, అనుభవించే హక్కు లేదని ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును రేపు తప్పక వినియోగించుకోవాలని అది మన బాధ్యత అని అన్నారు. అవినీతిని ప్రశ్నించాలంటే ఆయుధం ఓటేనని అన్నారు.ఓటు వేసే సమయంలేదనుకున్న వారు ప్రభుత్వం కల్పించిన ఏ ప్రయోజనాలు వినియోగించుకునే హక్కు లేదని, అసలు మనిషిగా గుర్తింపు కోరుకొనే హక్కు లేదని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ రేపు ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలని , ఓటు శాతం పెంచి మంచి నాయకుడిని ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డాక్టర్ అనితా రెడ్డి స్పష్టం చేసారు.

## ఘనంగా ఓదెల జడ్పిటిసి గంట రాములు జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపెల్లి జిల్లా మీ 12 అక్షరం న్యూస్:** ఓటమి ఎరగని నేత బిఆర్ఎస్ నాయకులు ఓదెల జడ్పిటిసి గంట రాములు యాదవ్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తాత సాయి కిరణ్ యాదవ్ ,కత్తుల మహేష్,,వెంట రవి, దండి సాయి, మూడెత్తుల సది, కుక్కట్ల నవీన్, రాజకుమార్, మేకల కుమార్, ఎండి చాంద్ పాషా, అజయ్,అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో 9.0 జిపి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి ప్రెస్ క్లబ్ సన్మానం



**రాజన్న సిరిసిల్ల జిల్లా / ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్ / మే 12 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 2014 విద్యా సంవత్సరంలో పదోతరగతి వార్షిక పరీక్షలో 9,0 జ పి ఎ ఉత్తీర్ణుడైన ఎల్లారెడ్డిపేట మండల తెలంగాణ ప్రభ తెలుగు దినపత్రిక విలేకరి చేట్కూరి కృష్ణ మూర్తి గౌడ్ - రేఖ దంపతుల కుమారుడు చెట్కూరి అఖిల్ గౌడ్ ను ఎల్లారెడ్డిపేట ప్రెస్క్లబ్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ జర్నలిస్టు బండారి బాల్రెడ్డిలు కలిసి శాలువాలు కప్పి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మజీద్ , సీనియర్ జర్నలిస్టు బండారి బాల్ రెడ్డి లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్టు సోదరుడు కృష్ణమూర్తి గౌడ్ రేఖలు కష్టపడి ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు కుమారులను చదివిస్తున్నారని పెద్ద కుమారుడైన అఖిల్ గౌడ్ 2024 విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలు రాసి వార్షిక ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పురుషుల విభాగం నుండి 9.0 ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచి నందుకు ప్రోత్సాహించేందుకు ప్రెస్ క్లబ్ తరపున ప్రెస్ మిత్రుడు చేటుకూరి కృష్ణమూర్తి గౌడును అతని తనయుడు అఖిల్ గౌడ్ లను సన్మానించడం జరిగిందని వారు తెలిపారు. ఇంటర్ లో వార్షిక పరీక్షలో కూడా ప్రథమ స్థానంలో రాణించాలని చదువులు నేర్పిన గురువులతో పాటు తల్లిదం డ్రులకు ప్రెస్ క్లబ్ కు పేరు తేవాలని వారు పిలుపునిచ్చారు , రంగినేని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్ ప్రవేశ పరీక్షల్లో 80 శాతం మార్క్ లకు పైగా సాధించి ఇంటర్ ఫస్ట్ ఇయర్ , సెకండ్ ఇయర్ ఉచిత విద్యను పొందాలని వారు ఆకాంక్షించారు , ఈ సన్మాన కార్యక్రమంలో జర్నలిస్టులు కొండ్లెపు జగదీష్, చింతకింది శ్రీనివాస్ గౌడ్ , శామంతుల అనిల్ కుమార్, కట్టెల బాబు , శ్రీధర్ గౌడ్ , మోహిజ్ , మనోజ్ కుమార్ యాదవ్ , కట్టెల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు..

### ఎన్టీపీసీ రామగుండంలో

## ఘనంగా మదర్స్ డే వేడుకలు

**- జెం బాలికల మధ్య సందడి**




జ్యోతి నగర్ మే 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్: ఎన్టిపిసి రామగుండం %డ% తెలంగాణలో మాతృ దినోత్సవాన్ని ఆదివారం బాలికా సాధికారత మిషన్ బాలికలు వారి తల్లులతో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీటీసీ నిర్వహిస్తున్న బాలిక సాధికారత మిషన్లు 120 మంది బాలికలు వివిధ ప్రభుత్వ పాఠశాలల గురించి ఎంపికయ్యారు మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల తల్లులు కూడా వేడుకల హాజరయ్యారు. తమ పిల్లల మధ్య మదర్స్ డే జరుపుకోవడం ఇదే మొదటి సారి అని చాలామంది తల్లులు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతితో పాటు దీప్తి మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ జ్యోత్స్నా త్రిపాఠి హాజరయ్యారు. వి. పద్మశ్రీ, సంక్షేమ ఇంచార్జి ఇతర సీనియర్ సభ్యులు హాజరయ్యారు. మాతృ దినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్వట్లు పంపిణీ చేశారు. 500 మందికి పైగా ప్రజలు ఈ కార్యక్రమంలో అమ్మాయిల అన్ని ప్రదర్శనలు మరియు సరదా ఆటలను ఆస్వాదించారు.

# నల్లబోతు రామారావుకి ఘన నివాళి అర్పించిన సత్తుపల్లి మట్టా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులు





**ఖమ్మం/తల్లాడ మే 12 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని ముద్దునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లబోతు రామారావు శనివారం రాత్రి గుండుపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు వారు ఆయన స్వగ్రామానికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కంచిపోగు వెంకటేశ్వర్లు,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609